Crime Mirror
QR Code
https://epaper.
crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
19-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 36

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## భారత్,అమెరికాలది బలమైన బంధం

అధ్యక్షుడు బైడెన్ బృందం వ్యాఖ్యలు

భారత్ పన్నుల భారంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్,డిసెంబర్: అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్.. మరోసారి భారత్ 'సుంకాల' అంశాన్ని ప్రస్తావిస్తూ..అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

9లో



## అంబేడ్కర్‌ను అవమానించిందే కాంగ్రెస్

అమిత్‌షాపై కాంగ్రెస్ విమర్శలు దారుణం

ఎక్స్ వేదికగా మండిపడ్డ ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,డిసెంబర్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న క్రమంలో...తాజాగా దీనిపై ప్రధాని మోదీ స్పందించారు.

2లో



# ఆదానీ అవినీతికి మోడీ ముసుగు

## అవినీతిపై చర్యకు ప్రధాని వెనకడుగు

భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు.

### ఆదానీ అవినీతిపై జెపిసి వేయాల్సిందే

అవసరమైతే రాష్ట్రపతి భవన్ ముందూ ధర్నా

హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగిన ప్రభుత్వ పెద్దలు

ధర్నాలో సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు

**హైదరాబాద్, క్రైమ్ మిర్రర్):** భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు.

2లో

### భావి నగరానికి బాటలు

ఫ్యూచర్ సిటీకి రవాణా సౌకర్యం కోసం కార్యాచరణ

ఔటర్ తరహాలో 40 కిలోమీటర్ల మేర నిర్మాణం

తొలి దశలో 458 ఎకరాలు సేకరణకు నోటిఫికేషన్?

భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల

## అదానీకి ఏజెంట్‌గా

# కొమ్ముకాస్తున్నావు

### దావోస్ వెళ్లి అదానీతో రూ. 12,400 కోట్ల అగ్రిమెంట్లు

### నీది నిజంగా అదానీ అవినీతి మీద పోరాటం నిజమా?!

వెంటనే అగ్రిమెంట్లు రద్దు చేసి నిజాయితీ చాటుకో..

రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చావు

సీఎం రేవంత్ రెడ్డి రోడ్ల మీద సర్కస్ ఫీట్లు

రేవంత్ రెడ్డిని చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది

అసెంబ్లీ బయట డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు పెట్టాలి

కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారు

సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదు

ఎంబీబీఎస్ అడ్మిషన్లలో తప్పుడు నియమాలు

వందల మంది స్థానిక అభ్యర్థులకు నష్టం జరిగింది

మెడికల్ విద్యార్థులకు జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ దే

లోకల్ కోటా నిబంధనలు స్థానికుల అవకాశాలను దెబ్బ తీస్తాయి


నేడు కాంగ్రెస్ తెచ్చిన లోకల్ కోటాను హైకోర్టు రద్దుచేసింది



సీఎం రేవంత్ రెడ్డి రోడ్ల మీద చేస్తున్న సర్కస్ ఫీట్లు చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. మొదటి రోజు శాసనసభకు అదానీ, రేవంత్ అక్రమ సంబంధం మీద నిరసనగా టీషర్ట్స్ వేసుకొని వస్తే అడ్డుకున్నారు.

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తమను సభా ప్రాంగణంలోకి కూడా అడుగు పెట్టనివ్వలేదు. ఈ రోజు రాజ్ భవన్ వద్ద అదానీ అవినీతి గురించి మాట్లాడినట్లు రేవంత్ సర్కస్ చేసిండు. అక్కడికి వెళ్లి కూడా కేసీఆర్ గురించి, బీఆర్ఎస్ గురించే మాట్లాడిండు తప్ప, అదానీ అవినీతి గురించి మాట్లాడింది తక్కువ. మీ పోరాటం అదానీ మీద అయితే మొదటి రోజు మమ్మల్ని ఎందుకు అసెంబ్లీ రాకుండా అడ్డుకున్నావు. నిరసన తెలిపే అవకాశం కూడా ఎందుకు ఇవ్వలేదు. మేము అడుగుతున్నా ఎందుకు అసెంబ్లీలో చర్చ పెట్టడం లేదు అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. దావోస్ వెళ్లి అదానీతో రూ. 12,400 కోట్ల అగ్రిమెంట్లు చేసుకున్నవు. నీకు నిజంగా అదానీ అవినీతి మీద పోరాటం

2లో



## భూకబ్జాదారులపై కఠిన చర్యలు

హైడ్రా రాకముందు కట్టడాలను కూల్చబోము

ఎఫ్‌టీఎల్‌లో అనుమతులులేని వాణిజ్య, వ్యాపార కట్టడాలు

అలా కట్టిన కట్టడాలను మాత్రం కూల్చక తప్పదు

లోటుపాట్లు ఉంటే సవరించుకుని నిబద్ధతో ముందుకు

త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం

2లో

# ధరణి స్థానంలో భూ భారతి

### ఇక పక్కాగా రెవెన్యూ రికార్డులు

ప్రజలకు భరోసానిచ్చేలా కొత్త చట్టం

ధరణి సమస్యలకు చెక్ పెట్టే విధంగా మార్పులు

అన్ని వర్గాలతో చర్చలు..సలహాలతో కొత్త చట్టం

వివాదాల పరిశీలనకు కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు

గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకం

అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం

గత పాలకుల ధరణి మోసాలను ఎండగట్టిన పొంగులేటి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ధరణిలో జరిగిన అవతవకలను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే



2లో

# జేపీసీ సభ్యుల పేర్లు ఖరారు చేసిన పార్టీలు

కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ పేరు ప్రతిపాదన

పరిశీలనలో మరికొందరి పేర్లు

బీజేపీ నుంచి ప్యానెల్ సభ్యుల నియామకం ఖరారు

ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లు ప్రతిపాదన

తృణమూల్ కాంగ్రెస్ నుండి జేపీసీకి ఇద్దరి ప్రతిపాదన

బిల్లుపై అధ్యయనానికి కమిటీలో 31మందితో కమిటీ

## మరో ఉచిత హామీకి ఆప్ హామీ

సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సేవలు అందిస్తాం

ఎన్నికల ముందు ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రకటన

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఇప్పటికే అనేక ఉచిత హామీలతో అదరగొడుతున్న ఆప్ అధినేత కేజ్రీవాల్ మరో హామీ గుప్పించారు.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ
2 గురువారం
19-12-2024

# అదానీకి ఏజెంట్‌గా కొమ్ముకాస్తున్నావు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలనుకుంటే ముందు వెంటనే అగ్రిమెంట్లు రద్దు చేయ్. నీ మాటల్లో నిజాయితీ ఉంటే, వంద కోట్లు వాపస్ ఇచ్చినట్లు రూ. 12,400 కోట్ల అగ్రిమెంట్ రద్దు చేసుకోవాలి. అగ్రిమెంట్లు రద్దు చేసి నీ చిత్తశుద్ధిని నిరూపించుకో రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు సవాల్ చేశారు. రామన్నపేటలో డ్రైపోర్టు కోసం ల్యాండ్ ఇస్తే సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చావు. అదానీ కోసం పోలీసులను పెట్టి అరెస్టులు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశావు. పోలీసు పహారా మధ్య పబ్లిక్ హియరింగ్ చేశావు. అదానీకి ఏజెంట్‌గా కొమ్ముకాస్తున్నావు. ప్రజల కోరిక మేరకు సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. డైవర్షన్ పాలిటిక్స్, సర్కస్ ఫీట్లు తప్ప ఇంకే లేదు. మీ డబుల్ స్టాండర్డ్‌కు నిదర్శనం మీ చిత్తశుద్ధి లేని పోరాటం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అదానీ దేశ పరువు తీసిండు అని రేవంత్ రాజ్ భవన్ వద్ద అన్నడు. మరి నువ్వు దావోస్ వెళ్లి ఒప్పందాలు చేసుకొని తెలంగాణ పరువు తీశావు. అదానీకి రెడ్ కార్పెట్ వేసి రాష్ట్ర పరువు తీశావు. ఢిల్లీలో పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ పరువును తీశావు.అదానీ, రేవంత్ అక్రమ సంబంధం మీద రేపు అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. నీకు ఆ ధైర్యమే లేదు. అంతర్గతంగా ఒప్పందం మీకు ఉంది. సీఎం రాజ్ భవన్ వద్ద ట్రాఫిక్ జాం చేసిండు. ధర్నాలో పాల్గొన్న అందరి మీద నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ కేసులు నమోదు చేయాలి. ధైర్యం ఉంటే, చట్టం అందరికి సమానం అయితే వారి మీద కేసులు పెట్టండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్ రావు అని.. ఆ అవినీతిని మేము నిరూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలి.. వెంకట్ రెడ్డి కమీషన్ లిస్టు చదవమంటే నేను చదువుతాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని అన్నారు. అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలని హరీష్ రావు సూచించారు. తెలంగాణలో ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్/బీఏఎంఎస్ చేసినవారికి స్థానిక కోటా పరిధిలోనే పీజీ కోర్సుల్లో అడ్మిషన్‌లు కల్పించాల్సి ఉంటుందని హైకోర్టు తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



స్పందించారు. మెడికల్ విద్యార్థులకు జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మెడికల్ అడ్మిషన్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వం లోకల్ కోటా నిబంధనలు స్థానికుల అవకాశాలను దెబ్బ తీస్తాయని మేము ఆనాడే చెప్పాం. ఈ రోజు కాంగ్రెస్ తెచ్చిన లోకల్ కోట నియమాలను హైకోర్ట్ రద్దు చేసింది. ఎంబీబీఎస్ అడ్మిషన్లు ఆ తప్పుడు నియమాలతో జరిగినందు వలన వందల మంది స్థానిక అభ్యర్థులకు నష్టం జరిగింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రం వెలుపల చదివిన, ఇన్‌సర్వీసు అభ్యర్థులకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం అడ్మిషన్‌లు కల్పించాలని హైకోర్టు స్పష్టం చేసింది. పీజీ మెడికల్, పీజీ (ఆయుష్) అడ్మిషన్‌ల నిబంధనలు 2021లోని నిబంధన 8కి సవరణ తీసుకువస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 148, 149లను కొట్టివేస్తూ మంగళవారం 106 పేజీల తీర్పును వెలువరించింది. ప్రభుత్వానికి నిబంధనలు తీసుకురావడంతోపాటు వాటిని సవరించే అధికారం ఉందని, అయితే అది చట్టానికి అనుగుణంగా ఉండాలని పేర్కొంది. తెలంగాణలో విద్యకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లోనే ఉన్నాయని తేల్చి చెప్పింది. స్థానిక కోటాకు పీజీ మెడికల్, పీజీ (ఆయుష్) అడ్మిషన్‌లకు సంబంధించి 2021 పీజీ మెడికల్ అడ్మిషన్‌ల నిబంధన-8కి సవరణ తీసుకువస్తూ ప్రభుత్వం అక్టోబరు 28న తీసుకువచ్చిన జీవో 148, 149లను సవాలు చేస్తూ దాదాపు 98 పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావుతో కూడిన ధర్మాసనం తీర్పును వెలువరించింది.

# ఆదానీ అవినీతికి మోడీ ముసుగు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపుర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు కష్టపడి దేశ ప్రతిష్టను కాంగ్రెస్ పెంచితే.. ప్రధాని మోడీ, ఆయన మిత్రుడు అదానీ కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్ నుండి రాజ్ భవన్ వరకు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రాజ్ భవన్ రూట్‌లో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వ్యాపారం చేసేందుకు బిలియనీర్ అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు తేల్చాయి.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు.. కానీ ప్రధాని మోడీ దీనిపై మౌనంగా ఉంటున్నారని అన్నారు. అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం ఉందని.. అందుకే అదానీ కాపాడటానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. మా పోరాటం ఇక్కడితో ఆగదని.. అదానీ అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రపతి భవన్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వమే ధర్నాలు చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.. కానీ దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే మేం ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని.. ముఖ్యమంత్రి ధర్నా చేస్తారా అని బీఆర్ఎస్ అంటోంది.. నేను ధర్నా చేయను.. మరీ వాళ్లు వచ్చి చేస్తారా అని ప్రశ్నించారు.

## మరో ఉచిత హామీకి ఆప్ హామీ

వచ్చే ఏడాది దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఆప్ కీలక హామీ ప్రకటించింది. దిల్లీలోని సీనియర్ సిటిజన్లు అందరికి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. మరోసారి ఆప్ అధికారంలోకి వస్తే 60 ఏళ్లు దాటిన వృద్ధులందరికీ ఉచిత వైద్యం అందించేలా 'సంజీవని యోజన' అమలు చేస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. 'వయో వృద్ధుల సంరక్షణ మా బాధ్యత. మీరెంతో కష్టపడి పనిచేసి దేశాన్ని ముందుకు తీసుకొచ్చారు' అన్నారు. సీనియర్ సిటిజన్లు అనారోగ్యానికి గురైతే వారి చికిత్సకు అయ్యే ఖర్చుకు గరిష్ఠ పరిమితి ఏమీ ఉండదని కేజ్రీవాల్ తెలిపారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ పక్రియ మొదల వుతుందని.. ఆప్ కార్యకర్తలే ఇళ్లకు వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. వారు ఇచ్చే కార్డును జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే.. ఈ ఉచిత చికిత్స విధానాన్ని అమలు చేస్తామన్నారు. మరోవైపు, దిల్లీ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ వారంలోనే సమావేశం నిర్వహించనుంది.

## అంబేడ్కర్‌ను అవమానించిందే కాంగ్రెస్

అంబేడ్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు షెడ్యూల్ కులాలు, తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసిందో ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, ముఖ్యంగా అంబేడ్కర్‌ను అవమానించిన తీరును ఇప్పుడు చెప్పే అబద్ధాలతో వారు దాచలేరు. అలా అనుకుంటే వారు పెద్ద పొరబాటు చేసినట్లే. ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేందుకు రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ చేసిన ప్రయత్నాలను దేశ ప్రజలంతా చూశారు. మనం ఇలా ఉండటానికి అంబేడ్కరే కారణం. గత దశాబ్దకాలంగా ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం.

# భావి నగరానికి బాటలు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ( భావి నగరాని)కి రవాణా సౌకర్యాల కోసం అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఈ మేరకు హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఫ్యూచర్ సిటీకి చేరుకునేలా ఔటర్ తరహాలో 330 అడుగుల రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా రిజినల్? రింగ్?రోడ్డు వరకు 40 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించడంతోపాటు వెయ్యి ఎకరాల ప్రైవేటు భూములను అధికారులు సేకరించనున్నారు. ఈ సందర్భగా తొలి దశలో 458 ఎకరాలు సేకరణకు నోటిఫికేషన్? జారీ చేశారు. కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా ప్రాంతీయ రింగ్‌రోడ్డుకు నిర్మిస్తున్న రహదారి శంషాబాద్ విమానాశ్రయంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సులభంగా చేరుకునేలా ఉంటుందని వివరిస్తున్నారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, రహదారులు, భవనాలశాఖ అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. శంషాబాద్ - పెద్దఅంబర్‌పేట్ ఔటర్ ఎగ్జిట్ నంబర్ 13 వద్ద కొంగరకలాన్ నుంచి మీర్‌ఖాన్‌పేట్‌లోని ఫ్యూచర్‌సిటీకి, అక్కడి నుంచి ఆమన్‌గల్ మండలం ఆకుతోటపల్లి వద్ద రీజనల్‌రింగ్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ రోడ్డు అందుబాటులోకి రానుంది. దీనితోపాటు సర్వీస్‌రోడ్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో భూసేకరణపై జరిగిన రైతుల వ్యతిరేకత, దాడి ఘటనలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తులు, రైతుల నుంచి భూములు సేకరిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్, 2013 ప్రకారం అధికారులు రైతులకు పరిహారం ఇస్తున్నారు. ఇటీవలే రెవెన్యూ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయగా కొద్దిరోజులుగా కందుకూరు మండలంలోని గ్రామాల్లో సర్వే చేస్తున్నారు. కొందరు రైతులను అధికారులు తమతోపాటు తీసుకెళ్తున్నారు. పోలీసులకు సమాచారమిచ్చి సర్వే పూర్తి అయ్యే వరకు ఉండాలి కోరుతున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్‌సిటీ గురించి ప్రకటించిన తర్వాత మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, తుక్కుగూడ ప్రాంతాల్లో భూముల ధరలు పెరిగాయి.

# భూకబ్జాదారులపై కఠిన చర్యలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పేదలను ముందు పెట్టి చక్రం తిప్పుతున్న భూకబ్జాదారులపై కఠిన చర్యలు తప్పని హైడ్రా మరోసారి హెచ్చరించింది. పాత్రదారులు, సూత్రదారులు ఎవ్వరైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. జులై తర్వాత అనుమతి లేకుండా నిర్మించే కట్టడాలనే హైడ్రా కూల్చి వేస్తుందనే ప్రకటనతో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో స్పందించిన రంగనాథ్ ఇప్పటి వరకు హైడ్రా కూల్చివేతలకు సంబంధించిన సమగ్ర వివరణ ఇస్తూ ఆయా వివరాలను వెల్లడించారు. హైడ్రా రాకముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలను కూల్చబోమని, ఎఫ్ టీఎల్‌లో అనుమతి లేకుండా కట్టిన ఎన్ కన్వెన్షన్ లాంటివాటిని కూల్చక తప్పదని రంగనాథ్ పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ స్థలాలు, పార్కుల పరిరక్షణతో పాటు చెరువుల పునరుద్ధరణకు కృషి చేస్తోన్న హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తున్న వేళ కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా వెనక్కి తగ్గిదంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ హైడ్రా పనితీరుపై సమగ్ర వివరాలను వెల్లడించారు. హైడ్రా రాకముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలనూ కూల్చబోమని, అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జూలై 2024కి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే కూల్చదని రంగనాథ్ స్పష్టం చేశారు.

# జేపీసీ సభ్యుల పేర్లు ఖరారు చేసిన పార్టీలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** జమిలి ఎన్నికల బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు ప్రభుత్వం సిద్ధమైన వేళ జేపీసీలో తమ తరఫు నుంచి ప్రాతినిధ్యం వహించే సభ్యుల పేర్లను పార్టీలు ఖరారు చేస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.



ప్రియాంకతో పాటు మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, రణదీప్ సూర్జేవాలా పేర్లను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. బీజేపీ నుంచి ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లను ప్యానెల్ సభ్యులుగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ కూడా జేపీసీకి ఇద్దరి పేర్లను ప్రతిపాదించినట్లు సమాచారం. లోక్‌సభ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ సభ్యుడు సాకేత్ గోఖలే పేర్లను జేపీసీకి పంపనున్నట్లు టీఎంసీ వర్గాలు తెలిపాయి. శివసేనకు చెంది శ్రీకాంత్ శిందే, జేడీయూ నుంచి సంజయ్ ఝా, డీఎంకే తరఫున టీఎం సెల్వగణపతి, పీ విల్స్?న్? ఉన్నారు. బిల్లుపై అధ్యయనం చేయడానికి కమిటీలో 31మంది ఎంపీలు ఉంటారని, అందులో లోక్?సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10మంది ఉండనున్నట్లు సమాచారం. విపక్షాల తీవ్ర వ్యతిరేకత మధ్య లోక్‌సభ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రెండు బిల్లులను కేంద్రం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వాటిని జేపీసీకి పంపాలంటే ముందు లోక్‌సభ తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత జేపీసీని స్పీకర్ ఏర్పాటు చేస్తారు. మంగళవారం జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఈ బిల్లుపై ఎన్?డీఏ మిత్ర పక్షాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. కానీ కాంగ్రెస్ సహా విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయిలో చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు. కాగా బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది.

# ధరణి స్థానంలో భూ భారతి

(మొదటి పేజీ తరువాయి)

భూభారతిని తీసుకుని వస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. భేషజాలకు పోయి 'ధరణి'ని మార్చడం లేదని.. ప్రజాసమస్యల పరిష్కారానికే ఆ పోర్టల్‌ను రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పోర్టల్ వల్ల 4 నెలలు రిజిస్ట్రేన్లు జరగలేదన్నారు. శాసనసభలో 'భూభారతి' బిల్లును పొంగులేటి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ధరణితో అనేక మంది ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఆ పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చాం.. ఇప్పుడు వేస్తున్నాం. ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీలుకు ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్న దాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం'అని పొంగులేటి సభలో వివరించారు. తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ -భూభారతి చట్టాన్ని రూపొందించామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఇటువంటి అద్భుతచట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచిపోలేని విషయమని అన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిందని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కూడా ప్రజోపయోగంగా ఉపయుక్తమయ్యిందని తెలిపారు. తర్వాత అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని చెప్పారు. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్నట్లు ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, నాటి ప్రతిపక్షనేత , నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , నేటి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పాదయాత్రల సందర్భంగా ధరణిని సముద్రంలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆమేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా తమను నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకుగాను ఆర్వోఆర్ 2020ను పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతిని రూపొందించామని చెప్పారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు,కవులు , మేధావులు, విశ్రాంత అధికారుల సలహాలు సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు 7 పేజీలు, వినోద్‌రావు 5 పేజీల సలహాలు . సూచనలు చేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. 33 జిల్లాలలో ఒక్కోరోజు ప్రత్యేక చర్చావేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. ధరణ కారణంగా ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కేసముద్రం మండలం నారాయణపురంలో కె. రవి అనే ఎంపీటీసీ సభ్యులు భూ సమస్‌లలను బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలందరి దృష్టికి తీసుకువెళ్లారని , ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని చెప్పారు. అంతేగాక సర్వేనెంబర్లు 149,150, 154,156, 168 తదతరాల్లోని 1398 ఎకరాల భూమి తరతరాలుగా అక్కడి గిరిజనుల సాగుబడిలో ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ధరణి -2020 ఆర్వోఆర్ చట్టం వచ్చాక వారి హక్కులకు భంగం వాటిల్లేలా సదరు భూములు అటవీ భూములని తేల్చిచెప్పారని దీంతో గిరిజనులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని మంత్రి వివరించారు.



## గజ..గజ..సింగిల్ డిజిట్‌కే పడిపోయిన ఉష్ణోగ్రతలు

### వణుకుతున్న ప్రజలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచే చలి మొదలై.. ఉదయం 10 గంటల దాకా చలి తగ్గకపోవడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం గజగజ వణికిపోతున్నారు. మంగళవారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల సాధారణం కంటే 3 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా హైదరాబాద్‌లో 6.2 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పటాన్‌చెరులో 7డిగ్రీలు, మెదక్‌లో 7.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 11.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. శీతలగాలుల నేపథ్యంలో ఇప్పటికే ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల,



నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.

## అరెస్ట్ కోసం కెటిఆర్ తహతహ

### ఎంపి చామల హాట్ కామెంట్స్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైందని.. మరో రెండు, మూడు రోజుల్లో పోలీసులు ఆయనను అరెస్ట్ చేస్తారని తెలంగాణ రాజకీయాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కేటీఆర్ అరెస్ట్‌పై అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎప్పుడు అరెస్టు చేస్తారని కేటీఆర్ ఎదురు చూస్తున్నాడు.. ఆయనకు అరెస్టు కావాలనే ఇంట్రెస్ట్ చాలా ఎక్కువగాప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. ప్రభుత్వం మీద విష ప్రచారం చేస్తూ కేసులు పెట్టించుకోవాలనే భావనలో ఆయన ఉన్నారని.. అరెస్టయి ట్రెండింగ్‌లోకి రావాలని కేటీఆర్ భావిస్తున్నట్టు ఉన్నాడన్నారు. ఎవరైనా సరే చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు.

## ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా దిల్‌రాజ్ బాధ్యతలు

### అభినందనలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా దిల్‌రాజు బుధవారం ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. తెలంగాణా లో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్ట్రీకి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయాని ఈ సందర్బంగామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

## ప్రిన్సిపాల్ వైఖరి వల్ల విద్యార్థికి తీవ్ర గాయాలు


**యాదాద్రి, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాల లో దారుణం చోటుచేసుకుంది. ప్రిన్సిపాల్ వంటవాళ్లకు బదులుగా విద్యార్థులను వంటపనికి వినియోగించడంతో ఓ విద్యార్థి ఒంటిపై వేడి నూనె పడింది. ఈ ఘటనలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. సర్వేల్ గురుకుల పాఠశాలలో వంట మనుషులు సరిపడా లేకపోవడంతో విద్యార్థులను వంటపనికి వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో 8వ తరగతి విద్యార్థి వంట చేస్తూ వేడి నూను మీద పడేసుకున్నాడు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## టీజీ టెట్2024 పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** టీజీ టెట్2024 పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జనవరి 2వ తేదీన ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో సోషల్ స్టడీస్(పేపర్-2) పరీక్ష నిర్వహించనున్నారు. జనవరి 5న ఉదయం సెషన్‌లో సోషల్ స్టడీస్(పేపర్ -2), మధ్యాహ్నం సెషన్‌లో మ్యాథమేటిక్స్ అండ్ సైన్స్(పేపర్-2) పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ఆటో డ్రైవర్లను ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంఘీభావం తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోరుతూ.. ఖాకీ చొక్కాలు ధరించి తెలంగాణ అసెంబ్లీకి బయల్దేరారు. ఆటో కార్మికులను ఆదుకోవాలంటూ ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. కాగా, ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల జాబితాను ఇచ్చామని పేర్కొన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇస్తామన్న 12వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని.. బీఆర్ఎస్ పక్షాన వారికోసం పోరాడతామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు, వారికి ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలని ఇప్పటికే బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది.

# దమ్ముంటే ఫార్ములా-ఈ రేసింగ్‌పై శాసన సభలో చర్చ పెట్టండి.. నేను రెడీ.. : కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 18 (ఆర్ఎన్ఎ): దమ్ముంటే ఫార్ములా ఈ రేస్ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల



లబ్ధి చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది. 2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని కేటీఆర్ మండిపడ్డారు.

## అసెంబ్లీ ముందు డ్రంకన్‌డ్రైవ్ టెస్టులు పెట్టాలి : హరీశ్‌రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్ రావు అని.. ఆ అవినీతిని మేము నిరూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలి.. వెంకట్ రెడ్డి కమీషన్ లిస్టు చదవమంటే నేను చదువుతాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని అన్నారు. అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలని హరీష్ రావు సూచించారు.

# స్పీకర్‌కు బీఆర్ఎస్ నేతల లేఖ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో అసెంబ్లీలో చర్చకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్ లేఖ రాశారు. గత కొద్ది రోజులుగా ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దినెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై అనేక నిరాధార ఆరోపణలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఈ వారం జరిగిన కేబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ జరిగినట్లుగా వార్తలు వచ్చాయని.. గవర్నర్ ఆమోదం వచ్చిందంటూ సీఎం కార్యాలయం నుంచి రకరకాల లీకులు మీడియాకు ఇస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై నాలుగు గోడల మధ్య చర్చ కన్నా శాసనసభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలేంటో అందరికీ తెలుస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా- ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకుందని.. ఈ రేస్తో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల లబ్ధి చేకూరినట్లుగా నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. 2024లో మరో దఫా రేస్ జరగాల్సి ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందని ఆరోపించారు. అప్పటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. నిజానికి ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగిందని.. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయని కేటీఆర్ వివరించారని తెలిపారు. అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉందని.. శాసనసభలో ఈ అంశంపై చర్చకు అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదామని.. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగున్నందున అనుకూలమైన రోజే చర్చ పెట్టాలని కోరుతున్నామన్నారు. ఈ అంశంపై శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజాలేమిటో నిగ్గుతేలుతాయన్నారు.

## మూసీ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు

### పదేళ్ల పాలనలో ఏనాడూ ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలే

### బ్యాంకుల ముందు మోకరిల్లుతున్న సీఎం రేవంత్ : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు సమాధానాలు చెబుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. పదేండ్లలో బీఆర్ఎస్ హయాంలో రుణం కోసం ఏనాడూ ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలేదని పేర్కొన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ప్రపంచ బ్యాంకు ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. ఈ మేరకు మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై కల్వకుంట్ల కవిత కీలక విషయాలను బయటపెట్టారు. మూసీ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల నుంచి భూములు లాక్కొని ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టి రియల్ ఎస్టేట్ చేయాలని అనుకుంటున్నారని కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ మేరకు ప్రపంచ బ్యాంకుకు సెప్టెంబర్ 19వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిందని అన్నారు. ఆ ప్రతిపాదనల్లో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అని స్పష్టంగా రాసి ఉందని తెలిపారు. కానీ మంత్రి శ్రీధర్‌బాబు మాత్రం మూసీ ప్రాజెక్టు కాదు.. మురుగునీటి శుద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణాన్ని కోరామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై ప్రభుత్వం తప్పుడు సమాధానాలు చెబుతోందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రుణం కోసం ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను, హైదరాబాద్‌ను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకు ముందు రేవంత్ రెడ్డి మోకరిల్లుతున్నారని ధ్వజమెత్తారు. మూసీ పరివాహక ప్రాంతంలో పేద ప్రజల నుంచి భూములు లాక్కొని ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెట్టి రియల్ ఎస్టేట్ చేయాలని అనుకుంటున్నారని స్పష్టం చేశారు. "ప్రపంచ బ్యాంకుకు కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 19న ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ప్రతిపాదనల్లో స్పష్టంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్

## కాంగ్రెస్ కార్యకర్తల అత్యుత్సాహం

### ఆగిపోయిన పెళ్లి... పెళ్లి కూతురు తల్లికి గుండెపోటు

### మళ్లీ చర్చల ద్వారా జరిగిన పెళ్లి

**గుంటూరు, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ కార్యకర్తల అత్యుత్సాహంతో ఓ యువ ఐపీఎస్ వివాహం పెళ్లిపీటలపై ఆగిపోయింది. దీంతో పెళ్లికుమార్తె తల్లికి గుండెపోటు వచ్చింది. పెళ్లి కొడుకు ఇంటిముందు పెళ్లికూతురు బంధువులు ఆందోళన చేయగా.. చివరకు ఐపీఎస్ పెళ్లికి అంగీకరించాడు. గుంటూరు నగరానికి చెందిన ఐపీఎస్ అధికారితో తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కుమార్తెతో పెళ్లి నిశ్చయించారు. దీంతో డిసెంబర్ 17న సాయంత్రం గుంటూరులోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పెళ్లికి ఏర్పాట్లు చేశారు. అయితే ఈ పెళ్లి వేడుకకు తెలంగాణ నుంచి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు గుంటూరుకు తరలివచ్చారు. ఆ క్రమంలో పెళ్లి కుమారుడు ఇంటి నుంచి కాంగ్రెస్ జెండాలతో భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లేందుకు నాయకులు ప్రయత్నించారు. ఆ ప్రయత్నం మంచిది కాదని పార్టీ కేడర్‌ను ఐపీఎస్ బంధువులు వారించారు. అందుకు వధువు తరపు బంధువులు ససేమిరా అన్నారు. ఈ నేపథ్యంలో వరుడు ఐపీఎస్ అధికారి కావడంతో.. పార్టీ జెండాలు మంచిది కాదంటూ.. పెళ్లి కుమార్తె బంధువులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ వధువు బంధువులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో యువ ఐపీఎస్ అధికారి ఆగ్రహం కట్టలు తెంచుకొంది. ఈ పెళ్లి చేసుకొనేందుకు ఐపీఎస్ అధికారి నిరాకరించాడు. ఈ విషయం తెలిసి.. పెళ్లి కుమార్తె తల్లికి తీవ్ర గుండెపోటు వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కేడర్.. ఐపీఎస్ అధికారి నివాసం వద్ద ఆందోళన చేపట్టింది. ఈ ఆందోళనపై సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఐపీఎస్ అధికారిని వివాహానికి ఒప్పించేందుకు.. చర్చి పెద్దలు, పాస్టర్లు చర్యలు చేపట్టారు. గత అర్ధరాత్రి 12.00 గంటల నుంచి బుధవారం ఉదయం 7.00 గంటల వరకు చర్చలు జరిగాయి. చివరకు ఈ చర్చలు ఫలప్రదమయ్యాయి. బుధవారం.. అంటే ఈ రోజు సాయంత్రం.. అదే వివాహ వేదికగా పెళ్లి ముహూర్తం ఇరు వర్గాల పెద్దలు కలిసి నిశ్చయించారు. ఈ ఐపీఎస్ అధికారి గుజరాత్ కేడర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అదీకాక.. జిల్లాలో సదరు కాంగ్రెస్ నాయకుడికి భారీగా కేడర్ ఉంది. దీంతో తమ నాయకుడు కుమార్తె వేడుకకు వారంతా గుంటూరు తరలి వచ్చారు.

ఎడిటోరియల్



# జనసేనలోకి మంచు మనోజ్, మౌనిక?

**మంచు కుటుంబ తగాదాలో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. మోహన్ బాబు చిన్న కొడుకు మంచు మనోజ్, ఆయన భార్య మౌనిక రాజకీయ రంగ ప్రవేశానికి సర్వం సిద్ధమైనట్టు ప్రచారం చక్కర్లు కొడుతోంది. ఈ పొలిటికల్ అరంగేట్రానికి ఆళ్లగడ్డ వేదిక కానున్నట్టు సమాచారం. సోమవారం, మాజీ ఎమ్మెల్యే శోభానాగిరెడ్డి జయంతి. ఈ సందర్భంగా ఆళ్లగడ్డలో వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మనోజ్, మౌనిక దంపతులకు ఆహ్వానం వెళ్లింది. అయితే వీరిద్దరూ ఏకంగా వెయ్యి కార్లతో భారీ ర్యాలీగా వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. అనంతరం, భూమా ఘాట్ నుంచి రాజకీయ ఆరంగేట్రంపై ప్రకటన చేస్తారని చర్చ నడుస్తోంది.**

అందులో భాగంగా తమ బలం నిరూపించుకునేందుకు ఇలా ర్యాలీగా వస్తున్నారనే సమాచారం. భూమా కుటుంబంలో ప్రస్తుతం టీడీపీ నుంచి నాగిరెడ్డి పెద్ద కూతురు అఖియప్రియ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అయితే, అఖిలప్రియతో ఉన్న కొన్ని ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో మౌనిక.. జనసేన వైపు చూస్తున్నారనే టాక్ నడుస్తోంది. ఈ కారణంగానే జనసేనలో చేరుతున్నట్టు వార్తలు వినిపిస్తుయి. జనసేనలో ఉంటే టికెట్ కూడా దక్కే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

ఇక, మౌనిక పొలిటికల్ ఎంట్రీపై మనోజ్ గతంలోనే కీలక కామెంట్స్ చేశారు. అంతకుముందు తిరుమల దర్శనానికి వెళ్లిన సమయంలో మనోజ్ మాట్లాడుతూ.. మౌనిక రాజకీయాల్లోకి వెళ్లితే కచ్చితంగా తన మద్దతు ఉంటుందన్నారు. ఇదే సమయంలో తనకు మాత్రం రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి లేదన్నారు. రాజకీయాల్లోకి రాకపోయినప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే కోరిక మాత్రం తనకు ఉందన్నారు. నిజానికి, భూమా కుటుంబం రాజకీయాల్లో ఎప్పటి నుంచో ఉంది. భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డిలు కర్నూలు జిల్లా రాజకీయాల్లో కీలక నేతలు.. వారి మరణం తర్వాత భూమా నాగిరెడ్డి పెద్ద కుమార్తె అఖిలప్రియ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆమె 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున ఆళ్లగడ్డ నుంచి పోటీచేసి విజయం సాధించారు. తండ్రి నాగిరెడ్డి నంద్యాల నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత ఇద్దరు టీడీపీలో చేరగా.. కొంతకాలానికి నాగిరెడ్డి మృతి చెందారు. ఇక, భూమా జగత్‌విఖ్యాత్ రెడ్డి కూడా రాజకీయాల్లో ఉన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల బాధ్యతల్ని భూమా కుటుంబమే చూసుకుంటోంది. ఇప్పుడు భూమా మౌనిక పొలిటికల్ ఎంట్రీపై చర్చ జరుగుతోంది.ఇదిలావుండగా, తన పొలిటికల్ ఎంట్రీపై జరుగుతున్న ప్రచారంపై మనోజ్ స్పందించారు.

ప్రస్తుతానికి ఏమీ మాట్లాడలేనని అన్నారు. అత్త గారి జయంతి నాడు మొదటిసారి తమ కూతురు దేవసేన శోభను ఆళ్లగడ్డ తీసుకొచ్చామని, జయంతి రోజు తీసుకొద్దామనే ఇన్నాళ్లు ఇక్కడకు తీసుకురాలేదు. తమ కుటుంబం, సోదరులు, స్నేహితులతో కలిసి ఇక్కడకు వచ్చానన్నారు. కానీ రాజకీయాల్లోకి రావటాన్ని మాత్రం కొట్టిపారేయలేదు. కాబట్టి, మనోజ్ మౌనిక పొలిటికల్ ఎంట్రీ ఖాయమనే అనుకోవచ్చు.



# కేటీఆర్ మెడకు ఫార్ములా ఈ-రేస్!

**సో**మవారం తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి మీడియా చిట్ చాట్ లో ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. తెలంగాణలో ఏ బాంబు పేలుతుందో త్వరలో కేటీఆర్ కు తెలుస్తుందని అనటం. దీని ద్వారా కేటీఆర్ అరెస్టు తప్పదని చెప్పకనే చెప్పారాయన. మరోవైపు, తనను ఎప్పుడు అరెస్టు చేస్తారా అని ఎదురుచూస్తున్నట్టుగా ఉంది కేటీఆర్ స్పందన. అరెస్టు చేసుకుంటే చేసుకోండి.. జైల్లో యోగా చేసుకుంటా.. తర్వాత వచ్చి పాదయాత్ర చేసుకుంటా అని. ఈ మధ్య కాలంలో జైలుకు వెళ్లిన వారంతా సీఎంలు అవుతున్నారనే సెంటిమెంట్ తనకు కూడా పని చేస్తుందని కేటీఆర్ అనుకుంటున్నారేమో తెలియదు. కానీ, ఆయన అరెస్టుకు దారితీస్తున్న ఫార్ములా ఈ-రేస్ కు సంబంధించిన కేసుతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుండగా అదే స్థాయిలో అధికార పార్టీ వైపు నుంచి రీసౌండ్ వస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరుపుతామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఆ దిశగానే అడుగులు వేస్తోంది.

ఇప్పటికే చాలా విషయాలపై ఏసీబీ విచారణ జరుగుతోంది. ఇందులో ఒకటిగా హైదరాబాద్ ఫార్ములా ఈరేసు కూడా ఒకటి. ఈ వ్యవహారం ఇప్పుడు కేటీఆర్ మెడకు చుట్టుకుంది.

ఫార్ములా ఈ కార్ల రేస్ కేసులో కేటీఆర్ ను విచారించేందుకు సర్వం సిద్ధమైంది. ఆయనను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఏసీబీకి అనుమతిస్తూ గవర్నర్ ఇచ్చిన లేఖపై సోమవారం కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ ఈ సమావేశంలో ఎంక్వైరీపై నిర్ణయం తీసుకు న్నారు. ఆ వెంటనే సీఎస్ శాంతికుమారి.. గవర్నర్ నుంచి వచ్చిన పర్మిషన్ లెటర్ ను ఏసీబీకి అందజేశారు. దీంతో ఒకటి, రెండు రోజుల్లోనే కేటీఆర్?ను ఏసీబీ విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది.


ఈ కేసులో కేటీఆర్ పాత్రపై పక్కా ఆధారాలను సేకరించిన ఏసీబీ.. ఆయనను ఎంక్వైరీకి పిలవా లని ఇప్పటికే భావించింది. కానీ, కేటీఆర్ ఎమ్మెల్యే కావడంతో విచారణకు అనుమతించాలని ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. న్యాయ సలహా తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు ఇటీవలే అనుమతి ఇచ్చారు. తాజాగా అనుమతి లేఖ కూడా అందడంతో కేటీఆర్ ను ఎంక్వైరీకి పిలిచేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇప్పటికే ఆయన పాత్రకు సంబంధించిన ఆధారాలను సేకరించిన ఏసీబీ అధికారులు.. విచారణ సందర్భంగానే అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సీజన్ 9 ఫార్ములా ఈ కార్ల రేస్తో పాటు నిర్వహించాలని భావించిన సీజన్ 10 ఫార్ములా ఈ-రేస్ కు నాటి రాష్ట్ర కేబినెట్ తో పాటు నాటి సీఎం ఆమోదం లేదు. సీజన్ 9 నిర్వహణకు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. స్టాల్స్, ప్రచారం, సీటింగ్, వీధిదీపాల లాంటి వాటికోసం 'నెక్స్ జెన్ గ్రీన్ కో' అనే ప్రైవేటు సంస్థ రూ.150 కోట్లు ఖర్చు చేసింది. ఇంకో రూ.30 కోట్లను 'హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్' ఖర్చు పెట్టింది. సీజన్? 9లో నాటి రాష్ట్ర ప్రభుత్వం, గ్రీన్ కో (నెక్ట్స్ జెన్), ఫార్ములా ఈ (ఎఫ్ఈఓ) ఉన్నాయి. ఈ సీజన్ లో నాటి రాష్ట్ర ప్రభుత్వం/ హెచ్ఎండీఏ కేవలం ఫెసిలిటేటర్ గానే ఉంది. ఫెసిలిటేటర్ గా ఉన్న ప్రభుత్వ పాత్ర.. కేవలం ఏర్పాట్లకు సహకరించడం మాత్రమే! లాభనష్టాలతో సర్కారుకు ఎలాంటి సంబంధం లేదు. ఫార్ములా ఈ-రేస్ ను ప్రమోట్ చేసిన గ్రీన్ కోకు సీజన్ 9లో చాలా నష్టం వచ్చింది. దీంతో ప్రైవేట్ ప్రమోటర్ గా ఉన్న గ్రీన్ కోను సీజన్ 10 నుంచి తప్పించి ఫార్ములా ఈ(ఎఫ్ఈఓ)తో ఒప్పందం చేసుకున్నారు. ఇక సీజన్ 10కు సంబంధించి ఫార్ములా -ఈ రేస్ అగ్రిమెంట్ కు ముందే అదీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో అక్టోబర్ 2023న రూ.55 కోట్లు హెచ్ఎండీఏ చెల్లించింది. అది కూడా విదేశాల్లో ఉన్న కంపెనీకి ఆర్బీఐతో పాటు ఇతరత్రా ఎలాంటి పర్మిషన్లు లేకుండానే చెల్లింపులు చేశారు. ఏదైనా ప్రైవేట్ ఏజెన్సీ లేదా కంపెనీలతో ఇలాంటి ఈవెంట్లు నిర్వహించేముందు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలి. కానీ, సీజన్? 10 విషయంలో ఒప్పందం కంటే ముందే ఫండ్స్ చెల్లించే శారు. నిధులు పంపిన 18 రోజులకు అదీ ఎన్నికల కోడ్ సమయంలో ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి పర్మిషన్లు తీసుకోలేదు. ఈ ఒప్పందం వల్ల హెచ్ఎం డీఏ(రాష్ట్ర ప్రభుత్వం) పై రూ.200 కోట్ల భారం పడింది. న్యాయ వివాదాలు వస్తే లండన్ కోర్టులో తేల్చుకోవాలనే నిబంధన ఉంది. ఎఫ్ఈఓ (ఫార్ములా-ఈ) వ్యక్తులెవరూ సెక్రెటేరియెట్ కు రాలేదు. ముఖాముఖి చర్చలు కూడా జరగలేదు. చర్చలన్నీ ఈ-మెయిల్ ద్వారానే జరిగాయి. దీంతో విదేశీ కంపెనీకి వెళ్లిన ప్రభుత్వ సొమ్ము రూ.55 కోట్లను అప్పటి స్పెషల్ సీఎస్ అర్వింద్ కుమార్ చెల్లించాలంటూ ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు నోటీసులు పంపింది. కాగా, ఈ విషయంలో తన పాత్ర ఏమీ లేదని.. అప్పటి మంత్రి కేటీఆర్ చెప్తేనే చేశానని అర్వింద్ కుమార్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ కోసం ఏసీబీకి ఆదేశించింది.

మరోవైపు, ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించిన విషయం తెలిసిందే. ఈ-రేస్‌కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని? కానీ హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఇదే విషయాన్ని నీల్సన్ అనే సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఫార్ములా ఈ-రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 2,500 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ-రేస్‌ను ప్రభుత్వం తరపున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు. పురపాలక శాఖలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పురపాలక శాఖలో ఇంటర్నల్‌గా డబ్బు అడ్జస్ట్‌మెంట్ చేసుకోవచ్చని దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారకు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అన్న కేటీఆర్ ఈ-రేస్ కారణంగా 49 దేశాల్లో హైదరాబాద్ పేరు తెలిసేలా చేశామన్నారు. ఈ కేసులో ఎలాంటి విచారణకైనా సిద్ధమేనంటూ కామెంట్స్ కూడా చేశారు. ఏదేమైనా ఇవాలో రేపో ..ఎప్పుడైనా కానీ కేటీఆర్ అరెస్టు మాత్రం తప్పదని అర్థమవుతోంది.

# ప్రపంచం మీద డాలర్ పెత్తనం

**అం**తర్జాతీయ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ ద్వారా అన్ని దేశాలకూ సౌకర్యంగా ఉండే ఒక చెల్లింపుల విధానాన్ని రూపొందించుకుని ఆ ప్రాతిపదికన వాణిజ్యాన్ని కొనసాగించవచ్చని కొంత మంది ఆర్థికవేత్తలు భావిస్తారు. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నం. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల పెత్తనం మీద ఆధారపడి అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పడింది. ఈ ఆర్థిక, ద్రవ్యవ్యవస్థ తిరిగి అదే సామ్రాజ్యవాదానికి అండగా నిలబడుతుంది. ఈ అంతర్జాతీయ వ్యవస్థకు ఇరుసు అమెరికన్ డాలర్. ఐతే, అంతర్జాతీయ వాణిజ్యంలో పాల్గొనే వివిధ దేశాల మధ్య పరస్పరం జరిగే వాణిజ్యానికి ఈ డాలర్ పెత్తనం ప్రతిబంధకంగా ఉంటోంది. ఉదాహరణకు, 1వ దేశానికి 'క' అనే సరుకు అవసరం అనుకోండి. అది 2వ దేశం తయారు చేస్తోంది. ఈ 2వ దేశానికి 'చ' అనే సరుకు అవసరం అను కోండి. దాన్ని 1వ దేశం తయారు చేస్తోంది. అప్పుడు ఈ రెండుదేశాలూ ఆ రెండు సరుకులనూ పరస్పరం మార్పిడి చేసుకోవచ్చు కదా. కాని ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ ప్రకారం అలా మార్పిడి చేసుకోడానికి వీల్లేదు. ఆ రెండు దేశాల వద్దా తమకు కావలసిన సరుకులను కొనుగోలు చేయడానికి సరిపడా డాలర్ నిల్వలు ఉండాలి. అలా లేకపోతే ఆ రెండు దేశాలూ తమ సరుకులను మార్పిడి చేసుకోలేవు. అంతర్జాతీయ వ్యాపారం యావత్తూ డాలర్ కరెన్సీతోనే సాగుతుంది. ఈ నిబంధన గనుక లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చు కోవచ్చు. డాలర్ మీద ఆధారపడడం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేస్తుంది. విధంగా డాలర్ మీద ఆధారపడటం తగ్గితే అది అమెరికాకు అంగీకారంగా ఉండదు. ప్రపంచమంతా డాలర్‌ను మారకపు సాధనంగా అంగీకరించడం, డాలర్ రూపంలో నిల్వఉంటే అది బంగారపు నిల్వతో సమానం అన్న అభిప్రాయం ప్రబలంగా ఉండడం అనేది అమెరికాకు చాలా పైచేయిని కల్పిస్తుంది. అమెరికా ఇప్పుడు ఎన్నటికీ తరగని ఒక బంగారపు గని మీద దర్జాగా కూర్చుని వుంది. ఇతర దేశాలనుండి తనకు కావలసిన వనరులను అది కొనుగోలు చేయవచ్చు, సంస్థలనే కొనుగోలు చేయవచ్చు, విదేశాలలో ఎంత కావాలంటే అంత పెట్టుబడి పెట్టవచ్చు. తన విదేశీ వ్యాపారంలో లోటుగనుక ఏర్పడితే దానిని పూడ్చుకోడానికి ఎన్ని డాలర్లు కావాలంటే అన్నింటిని ముద్రించుకోవచ్చు. అలా అపరిమితమైన కొనుగోలు శక్తిని అంతర్జాతీయ వాణిజ్య రంగంలో కలిగివుండడమే కాదు. ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి వుండేలా చేయడానికి కూడా డాలర్ పెత్తనం తోడ్పడుతుంది. ఆ యా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లోనే భద్రపరచడం జరుగుతుంది. అందుచేత అమెరికా తనకు నచ్చిన దేశానికి కావలసినంత మేరకు డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు. తనకు నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేసి డాలర్ల కొరతనూ సృష్టించవచ్చు. ఇరాన్ నుండి రష్యా వరకూ అనేక దేశాలు ఈ విధంగా శిక్షలు అనుభవిస్తున్నాయి. ఈ విధంగా వివిధ దేశాల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఈ మధ్య కాలంలో మరీ ఎక్కువైంది. దాంతో డాలర్ ప్రమేయంలేని వ్యాపారం కావాలన్న డిమాండ్ ఆ డాలర్ల కొరతను ఎదుర్కొంటున్న దేశాల నుండి పెరుగుతోంది.ప్రస్తుతం దాదాపు మూడోవంతు ప్రపంచ దేశాలు అమెరికా నుండి ఇటువంటి శిక్షలను ఎదుర్కొం టున్నాయి. అయితే ఆ విధంగా శిక్షించడానికి ఐరాస నుండి అమెరికాకు ఎటువంటి అనుమతీ లేదు. దక్షిణాఫ్రికా దేశం జాతి వివక్షతను పాటించిన కాలంలో అంతర్జాతీయ సమాజం ఆదేశాన్ని శిక్షించడానికి ఆమోదం ఇచ్చింది. అటువంటి సందర్భాలేవీ లేకపోయినా అమెరికా తన పెత్తనాన్ని చెలాయిస్తూ తనకు లొంగని దేశాల ఖాతాలను స్తంభింపజేస్తూ వాటిని ఇబ్బందులపాలు చేస్తోంది. వాటిలో మూడవ ప్రపంచ దేశాలు ఎక్కువగా ఉన్నాయి. అమెరికా కన్నెర్రకు గురైన దేశాలు ఇప్పుడు డాలర్ ప్రమేయం లేని అంతర్జాతీయ వాణిజ్యం కావాలని కోరుకుంటున్నాయి. ఇటీవల కజన్‌లో జరిగిన 'బ్రిక్స్' దేశాల శిఖరాగ్ర సమావేశంలో ఈ ఆకాంక్ష బలంగా వ్యక్తమైంది.మ పెత్తనం వల్లే ఇటువంటి ఆకాంక్షలు తలెత్తుతున్నాయని అమెరికన్ ప్రభుత్వం సైతం గుర్తించింది. అమెరికన్ ఆర్థిక శాఖ మంత్రి జేనెట్ యె÷-లలెన్ జులైలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 'అమెరికా ఆంక్షలు ఎన్ని ఎక్కువ దేశాల మీద విధిస్తే అన్ని ఎక్కువ దేశాలు అమెరికన్ డాలర్ ప్రమేయం లేని వ్యాపారం కావాలని కోరుకుం టాయి.' అన్నారు. తన అడుగులకు మడుగులొత్తేలా ఒత్తిడి చేయడానికి అమెరికా ఆంక్షల బెదిరింపును వాడుకుంటోందని యె÷-లలెన్ చెప్పకనే చెప్పారు. అలా బెదిరింపులలకు బలౌతున్న దేశాల సంఖ్య పెరుగుతున్న సంగతినీ అంగీకరించారు. అలా ఏకపక్షంగా ఆంక్షలు విధించడం ద్వారా పెత్తనాన్ని చెలాయిం చేందుకు పూనుకోవడం వలన పరస్పర విరుద్ధ ఫలితాలు వస్తాయి. ఒకటో, రెండో దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు వాటి ప్రభావమూ గట్టిగా ఉంటుంది, ఆ ఆంక్షలు మొత్తం వ్యవస్థకూ ముప్పు తెచ్చిపెట్టవు. అదే అనేక దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు మొత్తం వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుంది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా పేదరికంలోకి దిగజారిపోతున్న దేశాల సంఖ్య పెరుగుతోంది. అందుచేత ఎదురు తిరిగే దేశాల సంఖ్య రానున్న కాలంలో ఇంకా పెరిగే అవకాశా లున్నాయి. వాటి మీద ఆంక్షలూ పెరుగుతాయి. అప్పుడు ఈ డాలర్ పెత్తనమే వద్దనే దేశాల సంఖ్యా పెరుగుతుంది. డాలర్‌ను అంతర్జాతీయ మారకపు సాధనంగా ఉపయోగించడం వలన అమెరికా దానిని అడ్డం పెట్టుకుని వివిధ దేశాల మెడలు వంచి వాటిపై తన పెత్తనాన్ని చెలాయించడం వల్లనే ఇలా జరుగుతోంది. అందుచేత డాలర్ మారకపు కరెన్సీగా ఉండడం అనేది అంతర్జాతీయ వాణిజ్యంలో అన్ని దేశాలకూ ప్రయోజనకరంగా ఉంటుందని ఉదారవాద ఆర్థికవేత్తలు చెప్తున్నది ఎంత డొల్ల వాదనో స్పష్టంగా తేలుతోంది.డాలర్ ఈ విధంగా పెత్తనం చెలాయించగలగడానికి ఒక కారణం 1970 దశకంలో అమెరికాకు, చమురు ఉత్పత్తి దేశాలకు నడుమ కుదిరిన ఒప్పందం. ఆ ఒప్పందాన్ని సౌదీ అరేబియా మధ్యవర్తిత్వంతో కుదుర్చుకున్నారు. దాని ప్రకారం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలను డాలర్‌లనో నిర్ణయిస్తారు. ఆ డాలర్లలోనే ఆ చమురు వ్యాపారం సాగుతుంది. చమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలర్ ప్రాధాన్యత ఒక్కసారి పెరిగింది. ముడి చమురుకు ఇటువంటి ప్రాధాన్యత ఉంది కనుకనే ఇటీవల పశ్చిమ దేశాలు రష్యాపై ఆంక్షలు విధిం చాక వాటి నుండి తట్టుకోడానికి రష్యా తన ముడిచమురు కొనుగోలు చేసేవారు రూబుళ్లలోనే చెల్లింపులు చేయాలని నిబంధన విధించింది. అయితే, 1970 దశకంలో కుదిరిన ఆ ఒప్పందం ఒక్కటే డాలర్ ఆధిపత్యం నేటికీ కొనసాగడానికి కారణం కాబోదు.



# ఎంజీఐటీ కళాశాల విద్యార్థి ఏ.సేహశ్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక







**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కష్టడాలని మహాత్మ గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఎంజీఐటీ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో, 5వ సెమిస్టర్ చదువుతున్న ఎ.నేహశ్రీ ఢిల్లీలో జనవరిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ ఎస్.పి.సింగ్, డాక్టర్ ఎం.రవిచందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆధునీకరించిన కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి

### సొంత నిధులు 35 వేలతో పెయింటింగ్స్, బొమ్మలు వేయించిన అమరేందర్‌రెడ్డి.





గండిపేట్(క్రైం మిర్రర్): సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేసినవారమవుతామని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి సూచించారు. తన సొంఖ నిధులు 35 వేలతో ఖానాపూర్ గ్రామంలోని అంగనవాడీ కేంద్రాన్ని అధునాతన పద్దతిలో ఆధునీకరించారు. కేంద్రానికి పెయింటింగ్‌లు, బొమ్మలు తదితర వాటిని వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి స్థానికంగా ఉన్న మహిళలు, బాలింతలతో పాటు చిన్నారులు అనేక మంది వస్తారన్నారు. ఇందులో పిల్లలకు విద్యాబుద్ధులు సైతం నేర్పిస్తారన్నారు. దీంతో తన సొంత ఖర్చుతో అంగన్‌వాడీ సెంటర్‌ను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. వివిధ రకాల బొమ్మలు, భారత దేశ చిత్రపటం, తెలంగాణ చిత్ర పటం, సరస్వతీ దేవీ చిత్రపటం తదితర వాటిని వేయించామన్నారు. తద్వారా చిన్నారులు మరింత ఉత్సాహంగా అంగన్‌వాడీకి వస్తారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు.

## సైబర్ మోసాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలి: సైబర్ క్రైమ్ డీసీపీ బాలా






**గండిపేట్(క్రైం మిర్రర్):** దేశవ్యాప్తంగా జరుగుతన్న సైబర్ మోసాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోని జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ డీసీపీ బాలా అన్నారు. బుధవారం ఎంజీఐటీ కళాశాలలో సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ బాలా, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోసగాళ్లు ఆన్‌లైన్‌లో డిజిటల్ ద్వారా అనేక మోసాలు చేస్తున్నారని సూచించారు. అలాంటి మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పిస్తున్నట్లు సూచించారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని తమకు డబ్బులు వేయమని అనేక మంది మోసాలు చేస్తున్నారని జాగ్రత్త పడి ఉండాలని తెలిపారు. మోసాలు చేసే వారికి ఎన్నో విధాలుగా మోసాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మోసాలవైపే ఎక్కువ దృష్టిపెడుతున్నారని జాగ్రత్త పడి అందరూ బాగుండాలని ఎవరైనా మోసాలకు పాల్పడే విధంగా ఫోన్‌లు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.చంద్రమోహన్‌రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నాము

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు తమవంతు బాధ్యతగా పని చేస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. 18వ డివిజన్ దాత్రి కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గతంలో రోడ్లు పూర్తిగా గోతులమయంగా కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురైయ్యారన్నారు. సమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులతో చర్చించి తగిన నిధులను మంజూరు చేయించుకోని పనులను ప్రారంభించామన్నారు. ఈ పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## అంధాకారంలో ఉన్న ప్రజలకు వెలుగు అందించేందుకు హైమాక్స్ లైట్ల ఏర్పాటు

### నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి








**గండిపేట్(క్రైం మిర్రర్):** అంధాకారంలో ఉన్న ప్రజలకు వెలుగులు అందించేందుకు నూతన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి సూచించారు. 17వ వార్డులోని మార్కెట్ యార్డులో, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఆవరణలో, పలు చోట్ల చీకటిగా ప్రమాదకరంగా ఉన్న ప్రదేశాల్లో గత రెండు నెలల క్రితం ఐమాక్స్ లైట్స్ ఫౌండేషన్ చేయించామన్నారు. ఈ హైమాక్స్ లైట్‌కు నూతన లైట్లను పిట్టింగ్ చేశామన్నారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతాలన్ని పూర్తిగా అంధాకారంలో ఉండేవన్నారు. దీంతో సాయంత్రం అయితే చాలు ఈ దారి గూండా ప్రయాణించేందుకు స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురైయ్యే వారన్నారు. దొంగతనాల భయం కూడా అధికంగా ఉండే దన్నారు. దీంతో సమస్యను గుర్తించి కొత్త హైమాక్స్ ఏర్పాటు చేసేందుకు స్తంబాలను ఏర్పాటు చేసి లైట్లు బిగించామన్నారు. దీంతో సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ శ్రీకాంత్, రాజేష్, లోకేష్, కనకరాజు, వార్డు మహిళలు పాల్గొన్నారు.



## దుకాణాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్ మండల కేంద్రంలో బుధవారం కిరాణ, పాన్ షాపుల్లో సీఐ శివప్రసాద్ నేతృత్వంలో ఎస్సై తమ సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లోని చాక్లెట్ పదార్ధాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయికి, మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా గంజాయిని, మత్తు పదార్ధాల విక్రయాలకు పాల్పడినా.. సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కిరాణా షాప్ యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం సరఫరా చేసిన గుట్కా ప్యాకెట్ సరఫరా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఫామ్ హౌస్ యజమానులు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతామని సీఐ తెలిపారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్..!




**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మెట్టుపల్లి మండలం చౌలమద్ది ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేయడం జరిగింది. మండలం లో జరుగుతున్న పశువైద్య కార్యక్రమాలు, పశుగణన, గాలికుంటు టీకాల కార్యక్రమం, రోజువారీ పశువైద్యసేవల గురించి, టీకాల వివరాలు మరియు పశుగణన వివరాలు ఆన్లైన్ అప్లోడింగ్ సంబంధించిన వివరాలు మండల పశువైద్యాధికారిణి డాక్టర్ మనీషా పటేల్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేష్ బోనగిరి, ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీ ఓ మహేశ్వరరెడ్డి, ఆర్ ఐ ఉమేష్, కార్యదర్శి రవి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో పుట్‌పాత్‌ల అక్రమణల తొలగింపు




**గండిపేట్(క్రైం మిర్రర్):** పుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కోనసాగిస్తే వాటిని కూల్చివేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఉపకమీషనర్ రవికుమార్ వెల్లడించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మిగూడ నుంచి వాంబే కాలనీ వారకు రోడ్డుకు ఇరువైపుల పుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్డులను, నిర్మాణాలను తోలగించారు. ఈ కూల్చివేతల నేపథ్యంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కూల్చివేతల సందర్భంగా అధికారులకు, స్థానికులకు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వారిని పక్కకు జరిగి పోలీసుల సమక్షంలో కూల్చివేతలను చేపట్టారు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అక్కడకు చేరుకోని పుట్‌పాత్‌లపై నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్న వారికి సమయం ఇవ్వాలని కోరారు. దీంతో అధికారులు, సిబ్బంది కొన్నిటిని తొలగించి మరికొన్నిటి నెలమట్టం చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన మారుతీ కిరణ్ బూనేటి




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:: కాంట్రాక్టు పద్ధతిలో విద్యా శాఖలో పని చేసే సమగ్ర శిక్ష అభియాన్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటి సూచించారు. వికారాబాద్ ఆర్డిఓ ఆఫీస్ వద్దా నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షకు బుధవారం వారు సంఘి భావం తెలిపారు.ఈ దీక్షను ఉద్దేశించి మారుతీ కిరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తమను రెగ్యులర్ చేయాలని సమ్మె నిర్వహిస్తున్న తమ గోడును విన్న పాపాన పోలేదు,తమ దీక్షా సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తము అధికారంలోకి రాగానే వెంటనే తమను సచివాలయానికి పిలిపించుకుని తమను రెగ్యులర్ చేసే బాధ్యతను తీసుకుంటానని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు తమ విషయం పట్టించుకున్న పాపాన పోలేదని అప్పుడు ఇప్పుడు ప్రజలను గత ప్రభుత్వం ఇప్పుడున్న ఈ ప్రభుత్వం మోసం చేస్తున్నాయని వారు మండిపడ్డారు.అలాగే ఉద్యోగుల సమస్య తీరే వరకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మాట ఇస్తున్నామని ఈ సమస్య పరిష్కారానికి ఎక్కడి వరకైనా మీతో వస్తామని ప్రభుత్వం ఇకనైనా దిగి వచ్చి తమ డిమాండ్లను పరిష్కరించాలని లేకుండా భారతీయ జనతా పార్టీ తరుపున ఉద్యోగులకు మద్దతుగా పెద్ద యెత్తున నిరసన కార్యక్రమాలను చేపడతాం అని ప్రభుత్వాన్ని మారుతి కిరణ్ బూనేటి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సౌవు శ్రీలత,బిజెపి సీనియర్ నాయకులు పాండు గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,జాజుల అనిల్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నస్కల్ వెంకటయ్య,పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,బిజెపి యువ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్గా ఆంజనేయులు ముదిరాజ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పజెప్పిన వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి పక్షాన పని చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కనక%శీ% మొగులయ్య, పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి స్వామి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తమ్మలి రామచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షులు మహేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, మైనార్టీ నాయకులు జలీల్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని ఎంచుకొని అభివృద్ధి చెందాలి

### బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ ఇన్చార్జి మారుతీ కిరణ్ బూనేటి




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సమాజంలో నేటి యువత స్వయం ఉపాధిని ఎంచుకొని అభివృద్ధి చెందాలని బిజెపి పార్టీ పరికి అసెంబ్లీ ఇన్చార్జి మారుతీ కిరణ్ బూనేటి సూచించారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం సుమన్ గుర్తి గేటు వద్ద సుధాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ మెడికల్ జనరల్ స్టోర్ ను బుధవారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని తమ కుటుంబాలను అభివృద్ధి పరచుకోవాలని అప్పుడే సమాజంలో మంచి పేరు గౌరవం సంపాదించుకోవచ్చని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, జాజుల అనిల్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నస్కల్ వెంకటయ్య, బిజెపి పార్టీ పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి వార్ల ఆంజనేయులు, బిజెపి పార్టీ యువ నాయకులు ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## లగచేర్ల నిందితులు అందరికీ బెయిల్ మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు.. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల శ్రీనివాస్



క్రైమ్ మిర్రర్ శంషాబాద్: లగచేర్లలి నిందితులు అందరికీ బెయిల్ మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు.. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల శ్రీనివాస్ బుధవారం శంషాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. శుభపరిణామమని రైతుల పట్ల తీవ్ర వ్యతిరేకతోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అతి త్వరలో ప్రజలు గుణపాఠం నేత్రని తెలిపారు రాబోయే రోజుల్లో రైతుల పక్షాన టిఆర్ఎస్ పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు

## అంబేద్కర్ ని అవమానించిన అమిత్షా వెంటనే క్షమాపణ చెప్పాలి

### భారత దేశ ప్రజలకు అంబేద్కర్ రె అసలైన దేవుడు

### బిఎస్పి నర్సాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కె. పవన్ కుమార్



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 18 : పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా.బాబసాహెబ్ అంబేద్కర్ ని ఏకవచనంతో కించపరుస్తూ మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బే షరుతుగా క్షమాపణ చెప్పాలని బిఎస్పి పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కె.పవన్ కుమార్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ చేసిన త్యాగాలు బిజెపి నాయకులకు ఏమి తెలుసునని హెద్దేవ చేశారు. అంబేద్కర్ అంబేద్కర్ అంటు ఆయన పేరు ఎందుకు తలుస్తారని అంబేద్కర్ ఆయన ఏమన్నా దేవుడా అని సంభోదించడం అమిత్ షా కి తగదు అని హితవు పలికారు. లోకంలో ఉన్నడొ లేడో తెలియని దేవుడి కంటె బడుగు బలహీన వర్గాలకు ఎంతొ మేలు చేసిన అంబేద్కరే అసలైన దేవుడని అన్నారు. దేశ హోమ్ మంత్రి హోదాలో ఉంది ఇలా ఒక మతతత్వ పార్టీలో పని చేసే కార్యకర్తలా మాట్లాడడం తగదని హితవు పలికారు. ఒక ఉన్నత మైన పదవిలో ఉండి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన పదవిని అనుభవిస్తు భాద్యరహితంగా మాట్లాడడం తగదని హితవు పలికారు. అమిత్ షా దేశ ప్రజలకు అంబేద్కర్ కి క్షమాపణ చెప్పాలని లేదంటే బహుజన సమాజం తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.




## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు కొలను శంకర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట్ కార్పొరేషన్ లో ని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ లో కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగి మెడికల్ క్యాంప్ ను రాష్ట్ర బీజేపీ నేత మాజీ పీఏసీఎస్ చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుతో పేదలకు ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు చెవ్వ శ్రవణ్కుమార్, విజయకుమార్, రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కోదాడ డిసెంబర్ 18 క్రైమ్ మిర్రర్ : కోదాడ మున్సిపల్ పరిధిలోని స్థానిక బండ పాలెం గ్రామములో సీయోను చర్చ్ పాస్టర్ పి జాన్ పాల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ బెంజిమెన్ శాస్త్రి , పాస్టర్ డేవిడ్ పాల్గొని క్రిమస్ సందేశాలు అందించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. యేసు క్రీస్తు ప్రేమను,శాంతిని ప్రపంచానికి బోధించించిన మహనీయుడు అని కొనియాడారు.

## రావిర్యాలలో కన్నుల పండుగగా శ్రీ అయ్యప్ప స్వామి మహా ఇరుముడి పూజ

### కిన్నెర భాస్కర్ స్వామి మరియు, సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో మహా పూజ

### శబరిమలకు బయలుదేరిన 160 మంది స్వాములు

### స్వామియే శరణం అయ్యప్ప అంటూ మారు మ్రోగిన పూజ ప్రాంగణం

### గ్రామం లోని వారందరు ఒకే సారి శబరికి బయలుదేరడం అనవయితీగా వస్తున్న ఆచారం





మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల లోని హరిహరపుత్ర శ్రీ అయ్యప్ప స్వామి సన్నిదానంలో మహా ఇరుముడి పూజ అంగరంగావైభవంగా నిర్వహించారు, ప్రతి ఏటా కార్తీకమాసంలో మాలలు వేసి 41 రోజు శ్రీ అయ్యప్ప స్వామి దీక్షను నియమ నిష్టలతో చేసి అనంతరం స్వామివారి ఇరుమూడిపూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలు దేరుతారు, రావిర్యాలలో ఈ సంవత్సరం దాదాపు 185 మంది వరకు మాలలు వేసుకున్నారు ఇందులో కొంతమంది పాదయాత్ర చేసుకుంటూ వెళ్లి స్వామివారి దర్శనం చేసుకొని తిరిగి వచ్చారు మరికొందరు స్వాములు మాలలు చేసుకొని రావిర్యాల, జన్నాయిగూడెం, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం సమీపంలో శ్రీ హరిహర అయ్యప్ప స్వామి సన్నిదానంలో ఉంటూ స్వామివారి దీక్షను 41రోజులు కఠినమైన నియమ నిష్టలతో స్వామిని పూజించి చివరి రోజు స్వాములందరు కలిసి ఒకే రోజు అయ్యప్ప స్వామి ఇరుమూడిపూజను వైభావంగా నిర్వహించి అక్కడికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు ఈ ఇరుమూడిపూజను తిలకించడానికి గ్రామానికి సమీపంలో ఉన్న గ్రామాలలోని ప్రజలు పెద్దఎత్తున తరలివస్తారు భజనకార్యక్రమాలతో కొనసాగుతూ స్వామివారి 18మెట్లపై ఉన్న ప్రమిదలను వెలిగించి స్వామికి మంగళ హరతులిస్తారు. అనంతరం ఇరుముడిని తలపై పెట్టుకొని రెండు కిలోమీటర్లు కాలినడకతో గ్రామంలో ఉన్న శ్రీ ఓంకారశ్వరా ఆలయంలో టెంకాయను కొట్టి ఇరుముడిని వాహనం పైన పెడతారు.ఇలా అందరు స్వాములు ఒకే సారి ఇరుమూడికట్టుకొని శబరిమలకు వెళుతుంటే చూసేవారికి కన్నులపండుగగా కనిపిస్తుందని రావిర్యాల గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లుంది




## అదానీకి తోడు నీడగా ఉంటూ కష్టపడుతున్న రేవంత్..

## అదానీకి వ్యతిరేక ర్యాలీ తీయాలనుకుంటున్నాడు

## కొత్త నాటకానికి శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి

## భాయ్, భాయ్ అని వందల, వేల కోట్లు పంచుకున్న సిఎం

## ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదు

## ఏడాదిలో లక్షల కోట్ల అప్పులు చేశారు

## ఆ పైసలు ఎక్కడ ఖర్చు పెట్టారో లెక్కలు చెప్పాలి

## కాంగ్రెస్ ప్రభుత్వ అడ్డగోలు అప్పులు, ఖర్చులు చేస్తోంది

## సీఎం, మంత్రుల వేములవాడ పర్యటనలో అడ్డగోలు ఖర్చులు

## భోజనాల ఖర్చు ఒక్కో ప్లేటుకు రూ. 32 వేలు పెట్టింది

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఈసారి ముఖ్యమంత్రి పాదయాత్ర విషయమై సెటైర్లు వేశారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ ఆసక్తికర పోస్ట్ చేశారు. "వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్టు.. అదానీకి అన్ని రకాలుగా తోడు నీడగా ఉంటూ ఆయన కోసం కష్టపడుతున్న రేవంత్.. ఇవాళ అదానీకి వ్యతిరేక ర్యాలీ తీయాలనుకుంటున్నాడు. జైపూర్ లో సరిగ్గా అతిథి మర్యాదలు జరగలేదనో.. ఢిల్లీలో అపాయింట్‌మెంట్ దక్కలేదనో.. మొత్తానికి కొత్త నాటకానికి శ్రీకారం చుట్టాడు మన చిట్టినాయుడు. భాయ్, భాయ్ అని వందల, వేల కోట్లు పంచుకున్న ముఖ్యమంత్రి.. అదానీ వ్యతిరేక ర్యాలీ తీస్తున్నాడంట. నవ్వి పోదురు నాకేటి సిగ్గు అని%ొ%రేవంత్ ని చూసే రాసుంటారూ. మిమ్మల్ని ఎన్నుకున్నంత మాత్రం ప్రజలు మరీ అంత తెలివి తక్కువ వాళ్ళనుకుంటున్నావా? లేక మళ్లీ మళ్లీ మోసం చెయ్యచ్చులే అనుకుంటున్నావా? దొంగే దొంగ అనడం నేడు కామన్ అయిపోయింది" అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదని నిప్పులు చెరిగారు. కానీ లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ పైసలు ఎక్కడ ఖర్చు పెట్టారని నిలదీశారు. అంతేకాకుండా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. సీఎం, మంత్రుల భోజనాల ఖర్చు నిమిత్తం.. ఒక్కో ప్లేటుకు రూ. 32 వేలు ఖర్చు చేసినట్లు వచ్చిన వార్తా కథనాలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అడ్డగోలు అప్పులు, ఖర్చులను కేటీఆర్ ఎండగట్టారు. ఒక్క ఇటుక పెట్టలేదు, గుప్పెడు మన్ను తియ్యలేదు.. కానీ లక్ష ఇరవై మూడు వేల కోట్ల అప్పు ఎందుకు చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. అప్పు సరే కానీ భోజనాలు బాగా అయ్యాయా? అని వేములవాడ పర్యటన సందర్భంగా రేవంత్ సర్కార్ చేసిన ఖర్చును కూడా కేటీఆర్ ప్రస్తావించారు. అందరూ కడుపునిండా తిన్నారా..? తిన్నాక పాన్ వేసుకున్నారా? రూ. 32,000 ప్లేట్ భోజనం అంటే అరగాలి కదా? అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.



# గరిష్టస్థాయికి వాణిజ్యలోటు

## మోడీ విధానాలతో తిరోగమన దిశ

## ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వాణిజ్య లోటు ఆల్‌టైం గరిష్ఠ స్థాయికి చేరడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయమై బుధవారం లోక్‌సభలో మోదీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బీజేపీ ప్రభుత్వం చట్టపరంగా జరిగే వ్యాపారాల పట్ల పారదర్శకంగా వ్యవహరించట్లేదని మండిపడ్డారు. 'ప్లే-ఫెయిర్'కంటే క్రోనీ వ్యాపారాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల దేశ ఆర్థికవ్యవస్థకు నష్టం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తయారీ రంగం బలహీన పడుతోందని, ఇదివరకెన్నడూ లేనివిధంగా కరెన్సీ విలువ క్షీణిస్తోందని అన్నారు. పదేళ్లుగా మోదీ ప్రభుత్వం చేపడుతున్న చర్యల కారణంగానే దేశంలో రికార్డు స్థాయిలో వాణిజ్య లోటు నమోదయ్యిందని ఆందోళన వెలిబుచ్చారు. వాణిజ్య లోటు, దిగుమతులు గతంలో ఎన్నడూ లేనంతగా నమోదయ్యాయని ఒక మీడియా కథనాన్ని ఎక్స్‌లో ట్యాగ్ చేస్తూ నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విరుచుకుపడ్డారు. దేశంలో రికార్డు స్థాయిలో వాణిజ్య లోటు, దిగుమతులు నమోదవడంపై సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. మోదీ ప్రభుత్వం దేశం కోసం కాక సన్నిహిత వ్యాపారులకు మేలు చేకూరే విధంగా నిర్ణయాలు తీసుకోవడం వల్లే వాణిజ్య లోటు ఆల్‌టైం హైకి చేరిందని విమర్శలు గుప్పించారు. మోదీ ప్రభుత్వం 'ప్లే-ఫెయిర్'వ్యాపారాలను ప్రోత్సహించడానికి బదులుగా క్రోనీ బిజినెస్‌లను ప్రోత్సహిస్తే ఇలా కాక ఇంకెలా జరుగుతుందని వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. ఇదే తరహా విధానాలు కొనసాగిస్తే తయారీ రంగం పూర్తిగా దెబ్బతిని కరెన్సీ విలువ బలహీనపడుతుందని మండిపడ్డారు. రికార్డు వాణిజ్య లోటు కారణంగా వడ్డీరేట్లు తారాస్థాయికి చేరుతాయని, వస్తువుల వినియోగం తగ్గి ద్రవ్యోల్బణం పెరగడం చూస్తామని సోషల్‌మీడియా వేదికగా పేర్కొన్నారు. అక్టోబర్‌లో రెండంకెల వృద్ధిని నమోదు చేసిన ఎగుమతుల రంగం నవంబర్ నెలలోకి అడుగుపెట్టేసరికి చతికిలపడింది. పసిడి దిగుమతులు గణనీయంగా పెరగడం వల్లే.. వాణిజ్య లోటు ఆల్‌టైం గరిష్ఠ స్థాయిని తాకిందని వాణిజ్య శాఖ వర్గాలు చెబుతుండగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద‌ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకుండా, చట్ట ప్రకారం జరిగే వ్యాపారాలను పట్టించుకోకుండా, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ అవలంభించే ఇటువంటి చర్యల ఫలితంగా దేశంలో తయారీ రంగం బలహీనపడుతోందని, కరెన్సీ విలువ పడిపోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రికార్డు స్థాయిలో గరిష్ఠ వాణిజ్య లోటు,అధిక వడ్డీ రేట్లు పెరుగుతాయని తెలిపారు. ఈకారణంగా వస్తువుల వినియోగం తగ్గి ద్రవ్యోల్బణం పెరుగుదల వంటివన్నీ చూస్తామని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. దేశంలో వాణిజ్య లోటు, దిగుమతులు గతంలో ఎన్నడూ లేనంతగా ఉన్నాయని వస్తున్న వార్తా కథనాలను ఉటంకిస్తూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. పసిడి దిగుమతులు గత నెలలో రికార్డు గరిష్ఠమైన 14.86 బిలియన్ డాలర్లకు చేరాయి. 2023 నవంబరులో పసిడి దిగుమతులు 3.44 బిలియన్ డాలర్లతో పోలిస్తే, ఇవి 4 రెట్లు అధికం. విలువ పరంగా చూస్తే ఏడాది వ్యవధిలో 331శాతం పెరగడం గమనార్హం.

# తెలుగోడి సాహిత్య సేవకు పట్టం..

## అభ్యుదయ కవి లక్ష్మీ నారాయణ అత్యున్నత పురస్కారం

## కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ ను గెలుచుకున్న కవి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుతం ఉత్తమ సాహిత్యాన్ని అందించే సృజనాత్మక సాహిత్యవేత్తలకు ప్రతి సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందజేస్తుంది. భారతీయ సాహిత్య పురస్కారాల్లో అత్యున్నతమైన పురస్కారంగా ప్రసిద్ధిగాంచిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ 2024 సంవత్సరానికి గాను పలు భాషలకు చెందిన సాహితీ వేత్తల కథలు, కవితలు, సంపుటాలకు ఈ అత్యుత్తమ పురష్కారం అందుకోనున్నారు. తెలుగు భాషలో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరుకి చెందిన ప్రముఖ కవి, న్యాయవాది కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ కోసం ఎంపికయ్యారు. లక్ష్మీ నారాయణ వృత్తి రీత్యా న్యాయవాది. అంతేకాదు ఆయన అభ్యుదయ కవి. శ్రామిక పక్షపాతిగా పేరు గాంచారు. ప్రస్తుతం అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శిగాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగాను పనిచేస్తున్నారు. 2023లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందారు. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. వివిధ విమర్శనా గ్రంథాలను, సాహిత్యవ్యాసాల సంపుటి , కవిత్వాన్ని రచించారు. ఇప్పటికే ఆయన తెలుగు భాషాపురస్కారం, సుంకర సత్యనారాయణ స్మారక పురస్కారం, మిలీనియం లాయర్ పురస్కారం లను అందుకున్నారు. లక్ష్మీ నారాయణ 1954, అక్టోబర్ 24వ తేదీన గుంటూరు జిల్లా నూజెండ్ల మండలం చెరువుకొమ్ముపాలెం గ్రామంలో గోవిందరెడ్డి, లింగమ్మ దంపతులకు జన్మించారు. మధ్యతరగతి కుటుంబం.. తండ్రి ఓ సామాన్య రైతు.. బిఎ డిగ్రీ చదివిన తర్వాత బీఎల్ చేశారు. గుంటూరులో న్యాయవాద వృత్తిని చేపట్టారు. భార్య పేరు గీత, టీచర్ గా పనిచేస్తున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## కనిష్ఠ స్థాయికి పడిపోతున్న పరిస్థితి

## మరో రెండు రోజులపాటు అధికంగా చలి తీవ్రత



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచే చలి మొదలవుతుంది. ఇక ఉదయం 10 గంటల దాకా చలి తగ్గకపోవడంతో జనాలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే గజగజ వణికిపోతున్నారు. ఉత్తరాది నుంచి వీస్తున్న చల్లటి గాలుల వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోతున్నాయి. మంగళవారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల సాధారణం కంటే 3 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని హైదరాబాద్ వాతావరణ కేంద్ర అధికారులు వెల్లడించారు. మరో రెండు రోజుల పాటు చలి తీవ్రత ఇదే మాదిరి ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మెదక్, సంగారెడ్డి, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు కనిష్టానికి పడిపోతాయని, ఈ జిల్లాల ప్రజలు మరింత అప్రమమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే అత్యల్పంగా హైదరాబాద్‌లో 6.2 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చాలా చోట్ల 7 డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పటాన్‌చెరులో 7 డిగ్రీలు, మెదక్‌లో 7.5 చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని, ఉదయం వేళల్లో పొగమంచు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల ఈశాన్య దిశలో చలిగాలులు గంటకు 2 నుంచి 6 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ లో కనిష్ఠ ఉష్ణోగ్రత 11.9 డిగ్రీల సెల్సియస్ నమోదు అయినట్లు వాతావరణ అధికారులు తెలిపారు. గాలిలో తేమ 65 శాతంగా పేర్కొన్నారు. శీతలగాలుల నేపథ్యంలో ఇప్పటికే ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని, ఉదయం, సాయంత్రం వేళల్లో అవసరం ఉంటే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 6.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఆ తర్వాత స్థానంలో నిర్మల్ జిల్లా తాంద్రలో 6.6, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 6.7, సంగారెడ్డి 6.8, కామారెడ్డి 7.6, నిజామాబాద్ 7.7, మెదక్ 8, జగిత్యాల 8, వికారాబాద్ 8.2, రాజన్నసిరిసిల్ల 8.6, సిద్దిపేట 8.6, రంగారెడ్డి 8.9, పెద్దపల్లిలో 9.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ వెల్లడించింది. ఇలా పలు జిల్లాల్లో 15 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక హైదరాబాద్ నగరంలోనూ పలు చోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు నమోదవగా ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శనగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లిలో 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్‌ఈఎల్‌లో 7.4, గచ్చిబౌలి 9.3, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ లో 13.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో చలిగాలులు విజృంభిస్తున్నాయి. దీంతో గత ఆరేళ్లలో ఎన్నడూలేని విధంగా ఉష్ణోగ్రతలు కనిష్టంగా నమోదవుతున్నాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188



# గబ్బా పోరు డ్రా

## సిరీస్ 1-1తో సమం వర్షంతో ఐదో రోజు ఆట రద్దు

బ్రిస్బేన్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో కీలకమైన మూడో టెస్టు డ్రాగా ముగిసింది. వరుణుడు అంతరాయం కల్గించిన మ్యాచ్‌లో ఎలాంటి ఫలితం వెలువడలేదు. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రస్తుతం ఇరు జట్లు 1-1తో సమంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా నిర్దేశించిన 275 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన టీమ్‌ఇండియా 2.1 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 8 పరుగులు చేసింది. సాఫీగా సాగుతున్న మ్యాచ్‌కు వర్షం ఆటంకం కల్గించింది. ఎడతెరిపిలేని వానతో మైదానం మొత్తం చిత్తడిగా మారిపోయింది. ఆటకు ఏ మాత్రం అనుకూలంగా లేకపోవడంతో అంపైర్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. జైస్వాల్(4), రాహుల్(4) నాటౌట్‌గా నిలిచారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 252-9తో ఐదో రోజు తొలి ఇన్నింగ్స్‌కు దిగిన భారత్..మరో 8 పరుగులు జోడించి 260 పరుగులకు ఆలౌటైంది. బుమ్రా (10)నాటౌట్‌గా నిలిచాడు. కమిన్స్(4-81), స్టార్క్ (3-83) రాణించారు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌కు దిగిన ఆసీస్..89-7 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. బుమ్రా(3-18), సిరాజ్(2-36), ఆకాశ్‌దీప్(2-28) ధాటికి కంగారూలు వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయారు. భారత్ ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించాలనుకున్న తొందరలో త్వరత్వరగా వికెట్లు చేజార్చుకున్నారు. మెక్‌స్వీని(4), ఖవాజ(8), లబుషేన్ (1), మార్ష్ (2), స్మిత్ (4) సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితమయ్యారు. కెప్టెన్ కమిన్స్ (22), క్యారీ (20 నాటౌట్), హెడ్ (17) అంతోఇంతో ఫర్వాలేదనిపించారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన హెడ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య ఈనెల 26 నుంచి 'బాక్సింగ్ డే' టెస్టు మొదలుకానుంది.

**సంక్షిప్త స్కోర్లు**

**ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 445 ఆలౌట్,**

**భారత్ తొలి ఇన్నింగ్స్: 260 ఆలౌట్,**

**ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: 89-7 డిక్లేర్డ్ (కమిన్స్ 22, క్యారీ 20 నాటౌట్, బుమ్రా3-18, సిరాజ్ 2-36), భారత్ రెండో ఇన్నింగ్స్: 8-0(జైస్వాల్ 4 నాటౌట్, రాహుల్ 4 నాటౌట్)**



# పాక్‌దే తొలి వన్డే

**పార్ల్:** దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ అదిరిపోయే బోణీ కొట్టింది. బుధవారం జరిగిన తొలి వన్డేలో పాక్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సఫారీలు నిర్దేశించిన 240 పరుగుల లక్ష్యఛేదనలో పాక్ 49.3 ఓవర్లలో 242-7 స్కోరు చేసింది. సయిమ్ ఆయూబ్ (109), సల్మాన్ ఆగా(82 నాటౌట్) రాణించగా, మిగతావారు విఫలమయ్యారు. రబాడ (2-48), బార్ట్‌మన్ (2-37) రెండేసి వికెట్లు తీశారు. క్లాసెన్ (86), రికల్టన్ (36) ఆకట్టుకున్నారు. అంతకుముందు దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 239-9 స్కోరు చేసింది.

# బంగ్లాదే సిరీస్

కింగ్స్‌టౌన్ : వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను బంగ్లాదేశ్ మరో మ్యాచ్ మిగిలుండగానే కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో బంగ్లా 27 పరుగుల తేడాతో విండీస్‌పై గెలిచింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన 20 ఓవర్లలో 129-7 స్కోరు చేసింది. షమీమ్ (35 నాటౌట్), మెహదీహసన్(26) రాణించారు. గుడకేశ్ మోతీ (2-25) రెండు వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన విండీస్..18.3 ఓవర్లలో 102 పరుగులకు కుప్పకూలింది. రోస్టన్ చేజ్ (32), హొసెన్ (31) ఆకట్టుకోగా, మిగతావారు విఫలమయ్యారు. తస్కిన్ అహ్మద్ (3-16) మూడు వికెట్లు తీయగా, మెహదీ, తంజిమ్, రిషాద్ రెండేసి వికెట్లు తీశారు. షమీమ్ హుస్సేన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.





# అశ్విన్ అల్విదా

## అంతర్జాతీయ క్రికెట్‌కు అనూహ్య వీడ్కోలు

బ్రిస్బేన్ : డిసెంబర్ 18, 2024 భారత క్రికెట్‌లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. చివరి వరకు రసవత్తరంగా సాగిన గబ్బా టెస్టు డ్రాగా ముగియగా, అంతే నాటకీయ పరిణామాల మధ్య దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యంలో పడేశాడు. వర్షం అంతరాయం కారణంగా అర్ధాంతరంగా ముగిసిన మూడో టెస్టులో డ్రా ఎదుర్కొవడం ఓవైపు అయితే అశ్విన్ రిటైర్మెంట్ వార్త సంచలనంగా మారింది. ఆసీస్‌తో టెస్టు సిరీస్‌లో తుది జట్టులో చోటు ప్రశ్నార్థకంగా మారిన వేళ అశ్విన్ ఈ [illegible] స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లోనూ అశ్విన్ స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేకపోయాడు. కెప్టెన్ రోహిత్‌తో కలిసి మీడియా సమావేశానికి వచ్చిన అశ్విన్ మాట్లాడుతూ 'భారత క్రికెటర్‌గా అన్ని ఫార్మాట్లలో ఇదే నాకు చివరి రోజు. నాలో క్రికెట్ ఇంకా మిగిలే ఉన్నా..క్లబ్ క్రికెట్‌లో కొనసాగేందుకు ఆసక్తిగా ఉన్నాను. ప్రతీ ఒక్కరికి సమయం వస్తుంది. అది ఈ రోజు నాకు వచ్చింది. ఈ సుదర్ఘీ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, సహచర క్రికెటర్లు రోహిత్, విరాట్, అ జింకా, పుజారా అం దరికీ కృతజ్ఞతలు. వాళ్లు పట్టిన క్యాచ్‌ల వల్లే టెస్టుల్లో వందలాది వికెట్లు ఖాతా లో వేసుకోగలిగాను' అని అన్నాడు.

**సాహెూ స్పిన్ గురు**

ఘనమైన భారత క్రికెట్ చరిత్రలో ఒక విలువైన అధ్యాయం ముగిసింది. తన స్పిన్ నైపుణ్యంతో ప్రత్యర్థికి పిచ్‌తో సంబంధం లేకుండా చుక్కలు చూపెట్టిన మహాజ్ఞాని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. సహచరులను ఆశ్చర్యంలో పడేస్తూ రవిచంద్రన్ అశ్విన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. దిగ్గజ అనిల్‌కుంబ్లే(619) తర్వాత భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన అశ్విన్(537) తన ప్రస్థానాన్ని ముగించాడు. తన 14 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌లో దేశానికి ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన అశ్విన్ యువ క్రికెటర్లకు ఆదర్శంగా నిలిచాడు. పిన్న వయసులో తొలుత మీడియం పేసర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అశ్విన్.. ఆ తర్వాత కోచ్ సలహాతో స్పిన్నర్‌గా మారి ప్రపంచ యవనికపై తనకంటూ ప్రత్యేకమైన పేజీని లిఖించుకున్నాడు. అండర్-16 జాతీయ టోర్నీలో మొదలైన అతని కెరీర్ అచిరకాలంలోనే జాతీయ జట్టులోకి వచ్చేలా చేసింది. 2010లో టీమ్‌ఇండియా తరఫున వన్డేల్లో అరంగేట్రం చేసిన 38 ఏండ్ల అశ్విన్..ఏడాది [illegible] ఎప్పుడూ చిక్కు ప్రశ్నగా కనిపించే ఈ తమిళ తంబి..ఎన్నో వైవిధ్యమైన టెక్నిక్‌లతో ముప్పుతిప్పలు పెట్టేవాడు. పెట్టని కోటలాంటి స్వదేశీ పిచ్‌లపై బంతిని గింగిరాలు తిప్పుతూ వికెట్ల వేట కొనసాగించాడు. సహచర స్పిన్నర్ రవీంద్ర జడేజాతో కలిసి ప్రత్యర్థి బ్యాటర్లకు కళ్లెం వేయడంలో కీలకమయ్యాడు. దీంతో తక్కువ టెస్టుల్లోనే 200 వికెట్ల మైలురాయిని చేరుకోగలిగాడు. బ్యాటర్ తగ్గట్లు వ్యూహాన్ని రచించే ఈ స్పిన్ మేధావి పిచ్‌తో సంబంధం లేకుండా వికెట్లు తీయడంలో నేర్పరి. టెస్టుల్లో ఎక్కువ కాలం రాణించాలన్న పట్టుదలతో నిత్య విద్యార్థిని తలపిస్తూ తన యాక్షన్‌ను మార్చుకున్న అశ్విన్ వికెట్ల వేటలో మరింత ఆరితేరాడు. సేనా దేశాల(దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) పిచ్‌లపై భారత్‌కు ఆయువుపట్టుగా నిలిచాడు. స్పిన్‌తో కాకుండా లోయార్డర్‌లో కీలకమైన భాగస్వామ్యాల్లో భాగమవుతూ టీమ్‌ఇండియా విజయాల్లో పాలుపంచుకున్నాడు. కుంబ్లే తర్వాత టెస్టుల్లో 500 వికెట్ల మైలురాయిని అందుకున్న రెండో భారత స్పిన్నర్‌గా అరుదైన రికార్డు అందుకున్నాడు. ఇలా ఒక టెస్టులకే పరిమితం కాకుండా పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లోనూ అశ్విన్ తనదైన ముద్ర వేశాడు. 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2013 చాంపియన్స్ ట్రోఫీని భారత్ గెలువడంలో అశ్విన్ పాత్ర కీలకం. దూస్రా, క్యారమ్ లాంటి వైవిధ్యమైన స్పిన్ మాయాజాలంతో దిగ్గజ స్పిన్నర్ అశ్విన్ ఖ్యాతికెక్కాడు. ఇంజినీర్ గ్రాడ్యుయేట్ అయిన అశ్విన్..పరిస్థితులకు తగ్గట్లు ఆటను అంచనా వేయడంలో పేరుగాంచాడు.

**374 టెస్టుల్లో అశ్విన్ తీసిన మొత్తం వికెట్ల(537)లో భారత్ గెలుపులో 374 వికెట్లు భాగమయ్యాయి.**

**టెస్టుల్లో ఎక్కువ సార్లు 5వికెట్ల ప్రదర్శన**

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# జేపీసీలో ప్రియాంకా గాంధీ



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటు కాబోతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీకి చోటు కల్పిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఏదైనా బిల్లును జేపీసీకి పంపినప్పుడు ఆ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసే జేపీసీలో ప్రతిపక్ష ఎంపీలకు కూడా చోటు కల్పిస్తారు. అయితే తమ పార్టీ తరఫున ఎవరిని జేపీసీలో సభ్యులుగా చేర్చాలనే విషయంలో ప్రతిపక్ష పార్టీలే తుది నిర్ణయం తీసుకుంటాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ.. ప్రియాంకాగాంధీ వాద్రాను వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటు కాబోయే జేపీసీలో సభ్యురాలిగా చేరుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రియాంకాగాంధీతోపాటు మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, రణ్‌దీప్ సుర్జేవాలాకు కూడా జేపీసీలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. దేశమంతటా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై సమగ్ర అధ్యయనం కోసం జేపీసీకి పంపాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై లోక్‌సభ ఓటింగ్ నిర్వహించి జేపీసీకి పంపాలని నిర్ణయించారు.

# అంబేద్కర్ తిరిగిన ప్రాంతాలన్నీ డవలప్ చేస్తున్నాం : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర మంత్రి అమిత్ షా.. తన ప్రసంగంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవ మానించినట్లు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో బుధవారం స్పందించారు. అంబేద్కర్‌తో లింకున్న అయిదు ప్రాంతాలను తమ ప్రభుత్వం డెవలప్ చేస్తోందన్నారు. చైత్య భూమి అభివృద్ధి అంశం కొన్ని దశాబ్ధాలుగా పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. అయితే ఆ అంశాన్ని తమ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. అక్కడికి వెళ్లి ప్రార్థన చేసినట్లు మోదీ చెప్పారు. ఢిల్లీలోని అలీపూర్ రోడ్డులో అంబేద్కర్ తన చివరి రోజుల్ని గడిపారని, ఆ ప్రాంతాన్ని కూడా డెవలప్ చేస్తున్నట్లు వెల్లడించారు. లండన్‌లో ఆయన నివసించిన ఇంటిని కూడా స్వాధీనం చేసుకుని డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్‌కు ఇచ్చే గౌరవం, మర్యాదలో లోటు లేదన్నారు. అంబేద్కర్ వల్లే తాము ఇక్కడ ఉన్నట్లు మోదీ చెప్పారు. అంబేద్కర్ విజన్‌ను పూర్తి చేసేందుకు గత దశాబ్ధ కాలం నుంచి తమ నిర్విరామంగా కృషి చేస్తున్నామన్నారు. 25 కోట్ల మందిని పేదరికం నుంచి తొలగించామన్నారు.



ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేశామన్నారు. స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వల్ యోజన లాంటి తమ పథకాలన్నీ పేద, అణగారిన ప్రజల జీవితాలను మార్చినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తోందని, ఆ పార్టీ అబద్దాలతో అంబేద్కర్‌ను అవమానిస్తోందని, వాళ్లు చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దశాబ్ధాలుగా ఓ పార్టీ, ఓ కుటుంబం.. అన్ని రకాలుగా అంబేద్కర్ వారసత్వాన్ని, ఎస్సీ, ఎస్టీ వర్గాలను నిర్వీర్యం చేసిందని ప్రధాని తన ట్వీట్‌లో విమర్శించారు. జాతీయ మానవ హక్కుల సంఘం చైర్‌పర్సన్ ఎంపిక నేపథ్యంలో రాహుల్ గాంధీ, ఖర్గేలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అంబేద్కర్ పేరును పదేపదే ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, ఆ పార్టీలకు అదో ఫ్యాషన్ అయినట్లు అమిత్ షా తన రాజ్యసభ ప్రసంగంలో మంగళవారం పేర్కొన్నారు. అంబేద్కర్ పేరుకు బదులుగా దేవుడిని ప్రార్థిస్తే, వాళ్లు స్వర్గానికి వెళ్లేవారు అని షా తెలిపారు. దీన్ని విపక్షాలు తప్పుపట్టాయి. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి.



# రాజస్తాన్‌లో మందుగుండు పేలుడు

## ఇద్దరు జవాన్లు మృతి

**జైపూర్ (క్రైమ్ మిర్రర్):** రాజస్థాన్ బికనీర్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు మందగుండు పేలడంతో ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ నార్త్ క్యాంప్ ఆర్టిలరీ ప్రాక్టీస్ సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నది. ఈ పేలుడులో ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో సైనికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే సూరత్‌గఢ్‌లోని మిలటరీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సైనిక విన్యాసాల జరుగుతున్న ఫైరింగ్ రేంజ్‌లోని చార్లీ సెంటర్‌లో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న సైనికాధికారులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. మహాజన్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ కశ్యప్ సింగ్ ప్రమాదాన్ని ధ్రువీకరించారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ లో ఆర్మీ ప్రాక్టీస్ కొనసాగుతోందని కశ్యప్ సింగ్ తెలిపారు. ట్యాంక్‌లోకి మందుగుండును ఎక్కిస్తున్న సమయంలో పేలుడు చోటు చేసుకున్నది. మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో వారం వ్యవధిలో సైనికులు ప్రాణాలు కోల్పోవడం ఇది రెండో ఘటన. ఈ నెల 15న ట్రైనింగ్ సమయంలో ఓ సైనికుడు వీరమణం పొందాడు. చంద్ర ప్రకాష్ పటేల్ టోయింగ్ వాహనానికి తుపాకీని అటాచ్ చేస్తున్నప్పుడు, తుపాకీ గన్ మౌంట్ ర్యాంప్‌పై ట్రాక్షన్ కోల్పోయి వెనుక్కు జారింది. దాంతో జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఫీల్డ్ ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు అప్పటికే చనిపోయినట్లుగా తెలిపారు.



# భారత్, అమెరికాలది బలమైన బంధం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా ఉత్పత్తులపై న్యూదిల్లీ అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తోందని ఆరోపించారు. దీనికి ప్రతీకార పన్ను తప్పదంటూ మళ్లీ హెచ్చరికలు చేశారు. ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదిలాఉండగా.. భారత్, అమెరికా సంబంధాలపై ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ యంత్రాంగం కీలక వ్యాఖ్యలు చేసింది. బైడెన్ పాలనలో ఇరుదేశాల మధ్య బంధం మరింత బలపడిందని పేర్కొంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా దీన్ని కొనసాగించాలని ఆశాభావం వ్యక్తంచేసింది. భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రాతో భేటీ సందర్భంగా అమెరికా విదేశాంగశాఖ డిప్యూటీ సెక్రటరీ కర్ట్ కాంప్‌బెల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా ఉత్పత్తులపై భారత్, బ్రెజిల్ వంటి దేశాలు అత్యధిక టారిఫ్‌లు విధిస్తున్నాయి. 100, 200శాతం పన్నులు వేస్తున్నాయి. దేనికైనా ప్రతిచర్య ఉంటుంది. వాళ్లు మాపై పన్నులు విధిస్తే మేమూ అంతేస్థాయిలో పన్నులు వసూలు చేస్తాం. ఒకవేళ భారత్ 100శాతం పన్నులు విధిస్తే మేము వారిపై అలాగే ఛార్జ్ చేయకూడదా? ఆయా దేశాలు సుంకాలు వసూలుచేయడం అనేది వారి ఇష్టమే. కానీ, మేం కూడా అలాగే స్పందిస్తాం' అని ట్రంప్ వివరించారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు కూడా ట్రంప్ పలుమార్లు సుంకాల అంశంపై ఇదేతరహా వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అత్యధిక సుంకాలు విధిస్తానని గతంలోనూ హెచ్చరించారు.

# అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ చేపట్టండి

## మాజీ సీఎం జగన్ ముడుపుల విషయాన్ని కూడా నిగ్గుతేల్చండి

## రాజ్‌భవన్ యాత్రలో వైసీపీ నేత వైఎస్ షర్మిల

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ వ్యవహారంపై వెంటనే జేపీసీ ఏర్పాటు చేసి విచారణ జరపాలని మోదీ ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే గౌతమ్ అదానీ వద్ద వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ముడుపులు తీసుకున్న వ్యవహారంలో ఏసీబీ రంగంలోకి దింపి విచారణ చేపట్టేలా ఆదేశించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలో గౌతమ్ అదానీపై చర్యలు తీసుకోవాలంటూ ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్ యాత్ర చేపట్టారు. అయితే ఈ యాత్రను నగర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. అదానీ, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మధ్య ముడుపుల వ్యవహారంపై నిజానిజాలు నిగ్గు తేల్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. స్వయంగా ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కి అదానీ గ్రూప్ రూ. 1,750 కోట్లు లంచం ఇచ్చారని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ నివేదిక ఇస్తే.. కేంద్రంలో మోడీ కానీ.. రాష్ట్రంలో చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదంటూ వైఎస్ షర్మిల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ సైతం జరిపించడం లేదన్నారు. అదానీ మీద ఈగ కూడా వాలనివ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ప్రపంచం ముంగిట దేశం పరువు, ఖ్యాతిని అదానీ తీస్తే.. ఆయన వద్ద లంచాలు తీసుకొని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్



రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు. స్వలాభం కోసం విద్యుత్‌ను అధిక ధరకు కొనుగోలు చేసి.. జనం నెత్తిన రూ. 1.50 లక్షల కోట్ల భారం వేశారని ఆరోపించారు. ఇదో పెద్ద కుంభకోణమంటూ గతంలో తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రధాని మోదీకి, అదానీకి భయపడి టీడీపీ మౌనం పాటిస్తోందన్నారు. లంచం ఆరోపణలు వెల్లువెత్తినా.. గౌతమ్ అదానీ వ్యవహారంలో కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అందుకు నిరసనగా ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం చేపట్టాలని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఏఐసీసీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో జరిగిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇక పక్క రాష్ట్రం తెలంగాణలో సైతం ఛలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు సైతం హాజరయ్యారు.

# రూ. 22,280 కోట్ల విలువైన

## మాల్యా, చోక్సీ ప్రాపర్టీలు సీజ్ : నిర్మలాసీతారామన్



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన విచారణలో భాగంగా అనేక కేసులకు సంబంధించిన ప్రాపర్టీలను సీజ్ చేసి అటాచ్ చేసింది. ఆర్థిక నేరాలకు లింకున్న ఆ ప్రాపర్టీలను స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి సీతారామన్ బదులిస్తూ.. విజయవంతంగా ఈడీ సుమారు 22,280 కోట్ల విలువైన ప్రాపర్టీలను సీజ్ చేసినట్లు చెప్పారు. దీంట్లో విజయ్ మాల్యాకు చెందిన 14,131.6 కోట్లు ఆస్తి ఉన్నట్లు తెలిపారు. ఇక నీరవ్ మోదీ కేసులో 1,052.5 కోట్ల ఆస్తుల్ని బ్యాంకులు జప్తు చేసుకున్నట్లు చెప్పారు. నేషనల్ స్పాట్ ఎక్స్‌చేంజ్ స్కామ్‌లో 17.47 కోట్లు బ్యాంకులు సీజ్ చేశాయన్నారు. ఎస్ఆర్ఎస్ గ్రూపుకు చెందిన 20.15 కోట్లు, రోజ్ వాలీ గ్రూపుకు చెందిన 19.40 కోట్లు, సూర్య ఫార్మసీకి చెందిన 185.13 కోట్లు, నౌషేరా షేక్ గ్రూపుకు చెందిన 226 కోట్లు, నాయుడు అమృతేశ్ రెడ్డికి చెందిన 12.73 కోట్ల ప్రాపర్టీలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నాయి. మోహుల్ చోక్సీకి చెందిన 2,565.90 కోట్ల విలువైన ప్రాపర్టీలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

# పంజాబీ రైతుల రైల్ రోకో

**చండీఘడ్, (క్రైమ్ మిర్రర్):** పంజాబీ రైతులు రైల్ రోకో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఛలో ఢిల్లీ ప్రయత్నం విఫలం కావడంతో.. ఆ రైతులు ఇప్పుడు రైళ్లను ఆపేస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు రైళ్లను నిలిపివేశారు. రాష్ట్రంలోని అనేక మార్గాల్లో మూడు గంటల పాటు రైల్ రోకో నిర్వహించారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. సంయుక్త కిసాన్ మోర్చాతో పాటు కిసాన్ మజ్దూర్ మోర్చాలు రైల్ రోకో నినాదాన్ని ఇచ్చాయి. రైల్వే ట్రాకులపై రైతులు బైఠాయించినట్లు కిసాన్ మజ్దూర్ మోర్చా నేత సర్వాన్ సింగ్ పందేర్ తెలిపారు. ఢిల్లీ మార్చును అడ్డుకోవడంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి శంభూ, కన్నౌరి బోర్డర్ల మధ్య రైతులు ధర్నా చేపడుతున్న విషయం తెలిసిందే. కన్నౌరు బోర్డర్ పాయింట్ వద్ద పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ దీక్ష చేపడుతున్నారు. పంటలకు ఎంఎస్పీ ఇవ్వాలని కేంద్రాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు. 101 మంది రైతులు డిసెంబర్ 6,8, 14వ తేదీల్లో ఢిల్లీలో ప్రవేశించేందుకు ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నాలను హర్యానా భద్రతా దళాలు అడ్డుకున్నాయి. పంటలకు ఎంఎస్పీతో పాటు రుణమాఫీ, పెన్షన్, విద్యుత్తు ధరల తగ్గింపు, పోలీసు కేసులు ఎత్తివేత లాంటి డిమాండ్లపై రైతులు పోరాడుతున్నారు.

# జల జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికీ మంచినీరు

## 55 లీటర్లు ఒక మనిషికి ఇచ్చేలా కార్యాచరణ : డిప్యూటీ సీఎం పవన్‌కుమార్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి పంపు, వాటి ద్వారా నాణ్యమైన మంచినీరు అందించాలనేది లక్ష్యమన్నారు. 2019 ఆగష్టులో ప్రారంభమైనప్పటికీ నీటిని అందించడానికే పరిమితం అయ్యిందని.. 2024 నాటికి మరింత బలోపేతం చేసి రోజూ నీటి సరఫరా చేయాలన్నారు. 55 లీటర్లు ఒక మనిషికి ఇచ్చేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మోడీ కలను మరింత సాకారం చేసేలా అడుగులు వేస్తున్నామన్నారు. నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులు గుర్తించి పరిష్కారం చూస్తున్నామని.. అమృతధార ద్వారా లోపాలు, ఇబ్బందులు సరిచేసి మంచినీటిని అందిస్తామన్నారు. నేడు నీరు ఎంత ఎక్కువ తాగితే అంత మంచిది అంటున్నారని.. నీరు దొరకని సమయాల్లో మనకు ఆ విలువ ఏమిటో తెలుస్తుందన్నారు. పొలిటికల్‌గా ఆకాశం అంత పందిరి వేస్తాం అన్నట్లుగా హామీలు ఇస్తామని.. కానీ ఆచరణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొవాల్సి ఉందన్నారు. భీష్మ ఏకాదశిన 24




గంటలు మంచి నీళ్లు తాగకుండా ఉంటే ఆ ఇబ్బంది తెలుస్తుందన్నారు. "నేను ఈ శాఖ మంత్రిగా రివ్యూ చేస్తే... అనేక లోపాలు తెలిశాయి. ఈ పథకం అమలుకు ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా లక్ష కోట్ల నుంచి 30 వేల కోట్ల వరకు అడిగారు. కేరళ 46 వేల కోట్లు అడిగితే.. మన ఏపీ మాత్రం 26 కోట్లే అడిగింది. మన రాష్ట్ర వాటా కూడా గత ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల జల జీవన్ మిషన్ అమలు కాలేదు. నేను కేంద్ర పెద్దలతో మాట్లాడితే వారు కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం గురించి చెప్పారు. నాలుగు వేల కోట్లను సద్వినియోగం చేయలేక పోయింది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పని చేశారు. నీరు ఎలా తెస్తారో చూడకుండా పైపులు మాత్రం వేశారు. రిజర్వాయర్‌ల ద్వారా నీటిని తీసుకోవాల్సి ఉండగా.. వాటిపై దృష్టి పెట్టలేదు" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు నాయకత్వంలో ఈ నీటి సరఫరాపై దృష్టి పెట్టామన్నారు. సీఆర్ పాటిల్ దగ్గర కూడా మన రాష్ట్రానికి రూ.76 కోట్లు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఆ ప్రాజెక్టు వివరాలు మొత్తం నివేదిక సిద్ధం చేసి జలశక్తి మంత్రికి అందజేయనున్నట్లు చెప్పారు. "పని చేయాలనే తపన ఉన్న అధికారులు మన రాష్ట్రంలో ఉన్నారు. నేను ఎక్కడకి వెళ్లినా పైపులు వేశారు.

# కశ్మీర్‌లో పోలీస్ వేట

'హిట్' సిరీస్ చిత్రాల్లో తొలి రెండు భాగాలు థ్రిల్లింగ్, సస్పెన్స్ అంశాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. దాంతో 'హిట్: ది థర్డ్ కేస్'పై అంచనాలు పెరిగాయి. నాని కథానాయకుడిగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. శ్రీనిధిశెట్టి కథానాయిక. నాని పోలీసాఫీసర్‌గా నటిస్తున్న ఈ క్రైమ్ థ్రిల్లర్ తాజా షెడ్యూల్ కశ్మీర్‌లో మొదలైంది. నానితో పాటు ప్రధాన తారాగణం పాల్గొనగా కీలక సన్నివేశాలతో పాటు ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమాలో నాని పాత్ర శక్తివంతంగా ఉంటుందని, మునుపెన్నడూ చూడని రీతిలో సరికొత్త మేకోవర్‌తో కనిపిస్తాడని చిత్ర బృందం పేర్కొంది. వచ్చే ఏడాది మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జే మేయర్, రచన-దర్శకత్వం: శైలేష్ కొలను.





# కాశీలో శివశక్తి

నాగచైతన్య, సాయిపల్లవి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న తాజా సినిమా 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. కాగా 'తండేల్' లోని శివశక్తి పాటను ఈ నెల 22న కాశీలోని డివైన్ ఘాట్స్‌లో లాంచ్ చేయనున్నాను. "శ్రీకాకుళం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, పురాతన శ్రీముఖలింగం శివాలయాన్ని ప్రతిబింబించేలా ఈ పాట ఉంటుంది. సంగీతం పరంగా, విజువల్‌గా ఈ సాంగ్ అద్భుతంగా ఉంటుంది. పండగను వైభవంగా జరుపుకుంటున్న అనుభూతిని కలిగించే ఈ జాతర పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు" అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: దేవి శ్రీ ప్రసాద్.

# వరుస ఆఫర్లు వస్తున్నాయ్: నేహా ధూపియా



ప్రముఖ నటి, మోడల్ నేహా ధూపియా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తల్లి అయిన తర్వాత కూడా ఫిట్‌నెస్ సూత్రాలు పాటిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది ఈ హాట్ బ్యూటీ. ప్రెగ్నెన్సీ, డెలివరీ అనంతర పరిణామాలతో 25 కిలోల వరకు బరువు పెరిగిన నేహా.. వర్కవుట్లు, డైట్‌తో దాదాపు 23 కిలోలు తగ్గింది. అయితే, బరువు తగ్గడంలో తన టార్గెట్‌ను ఇంకా చేరుకోలేదని అంటున్నది. 2000 సంవత్సరంలో జపనీస్ సినిమాతో తెరపైకి వచ్చి తెలుగు, హిందీ, పంజాబీ, ఉర్దూ సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది నేహా. ఆమె నటించిన కామెడీ సినిమా 'బ్యాడ్ న్యూస్' ప్రేక్షకులను అలరించడానికి రెడీగా ఉంది. ఈ సందర్భంగా మీడియాతో కొన్ని సంగతులు షేర్ చేసుకుంది. '2018లో అంగద్ బేదీని పెండ్లి చేసుకున్నాను. మెహర్ (మొదటి సంతానం)కు జన్మనిచ్చిన తర్వాత కరోనా లాక్‌డౌన్ స్టార్ట్ అయ్యింది. ఇంటి దగ్గరే ఉన్నాను. డైట్ పాటించి బరువు తగ్గాను. మరో మూడేండ్లకు మరోసారి ప్రెగ్నెంట్ అయ్యాను. దాంతో మళ్లీ బరువు పెరిగాను. డెలివరీ తర్వాత లావుగా అవుతానా లేదా అనే దాని గురించి ఆలోచించలేదు.పిల్లలకు ఏడాది వచ్చేవరకు వారికి పాలిచ్చాను. ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టలేదు. 25 కిలోల వరకు బరువు పెరగడంతో సినిమా ఆఫర్లు రాలేదు. ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి ఏకంగా 23 కిలోలు తగ్గాను. ఇందుకోసం నేను పెద్దగా కష్టపడింది లేదు. రన్నింగ్ చేసేదాన్ని. జిమ్‌కు వెళ్లాను. షుగర్, ఫ్రై లాంటి వాటిని డైట్‌లో లేకుండా చూసుకున్నాను. రాత్రి 7 గంటలకు డిన్నర్ పూర్తి చేసేదాన్ని. ఇప్పటికీ ఇవే ఫాలో అవుతున్నా. బరువు తగ్గి ఫిట్‌గా మారిన తర్వాత ఆఫర్లు వస్తున్నాయ్' అని చెప్పుకొచ్చింది నేహా.

# బ్లాక్ డ్రెస్‌లో మెరిసిన నేషనల్ క్రష్..

## ధర తెలిస్తే షాకైపోతారు!



బాలీవుడ్ బ్యూటీ తృప్తి డిమ్రి యానిమల్ సినిమాతో యూత్ ఫేవరెట్‌గా మారిపోయింది. ఈ మూవీ తర్వాత అందరూ ఆమెను నేషనల్ క్రష్ అని పిలవడం మొదలుపెట్టారు. అలా పిలుస్తున్నందుకు తెగ మురిసిపోతోందీ అమ్మడు. తన అభిమానులను అలరిస్తూ ఎప్పటికప్పుడు గ్లామర్ ఫోటోలను సైతం షేర్ చేస్తోంది.

**స్పెషల్ అట్రాక్షన్‌గా..**

ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ బ్యాడ్ న్యూస్ అనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హీరో విక్కీ కౌశల్, అమ్మీ విర్క్ హాజరయ్యారు. అందరిలోనూ స్పెషల్‌గా ఉండాలని ఆరాటపడే తృప్తి ఈ ఈవెంట్‌లోనూ అందంగా ముస్తాబై సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలబడింది.

**చిన్న డ్రెస్‌కు అంత ఖరీదా?**

పొట్టి డ్రెస్ కనిపించి కనువిందు చేసింది. మోకాలిపై వరకే ఉన్న ఈ బ్లాక్ డ్రెస్ ధర వేలల్లో కాదు లక్షల్లోనే ఉంది. వెర్సేస్ అనే బ్రాండ్‌కు చెందిన ఈ మినీడ్రెస్ ఏకంగా రూ.4,06,234గా ఉంది. దీని ధర చూసిన నెటిజన్లు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంత చిన్న అవుట్‌ఫిట్‌కు అన్ని లక్షలా అని ఆశ్చర్యపోతున్నారు. ఇకపోతే బ్యూటీ భూల్ భులాయా 3 మూవీలోనూ నటిస్తోంది.

# ఈ క్రిస్మస్ మనదే: 'అల్లరి' నరేశ్

"బచ్చలమల్లి' సినిమాని యూనిట్ అంతా ఎంతో కష్టపడి, ఇష్టపడి చేశాం. ఈ మూవీని హిట్ చేస్తారా? లేక బ్లాక్‌బస్టర్ చేస్తారా? లేదంటే కల్ట్ చేస్తారా? అనేది ప్రేక్షకుల చేతుల్లో ఉంది. ఈ క్రిస్మస్



మనదే" అని 'అల్లరి' నరేశ్ అన్నారు. ఆయన టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం 'బచ్చలమల్లి'. అమృతా అయ్యర్ హీరోయిన్ . సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ చిత్రం రేపు (శుక్రవారం) రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ సంయుక్తా మీనన్, దర్శకులు మారుతి, నక్కిన త్రినాథరావు, విజయ్ కనకమేడల, కార్తీక్ దండు, యదు వంశీ, 'బలగం' వేణు, వశిష్ట ముఖ్య అతిథులుగా హాజరై, 'బచ్చలమల్లి' విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుబ్బు మంగాదేవి మాట్లాడుతూ%-%"బచ్చలమల్లి' పాత్రను నరేశ్‌గారు మాత్రమే చేయగలరు. కావేరి పాత్రకు అమృత మాత్రమే న్యాయం చేయగలరు. రాజేష్‌లాంటి నిర్మాత దొరకడం నా అదృష్టం" అన్నారు. "నేను ఎంతో ప్రేమించి చేసిన కథ ఇది" అన్నారు రాజేష్ దండా. "ఈ చిత్రంలో నా పాత్ర చాలా ప్రత్యేకంగా ఉంటుంది" అని అమృతా అయ్యర్ చెప్పారు.



# లాపతా లేడీస్‌కు నిరాశ

**ఆస్కార్ రేసు నుంచి ఔట్**

**షార్ట్‌లిస్ట్‌లో యూకే హిందీ చిత్రం 'సంతోష్', లైవ్ యాక్షన్ విభాగంలో 'అనూజ'**

భారత్ నుంచి ఆస్కార్ పురస్కారాలకు అధికారికంగా ఎంపికైన 'లాపతా లేడీస్' చిత్రం రేసు నుంచి నిష్క్రమించింది. మంగళవారం ప్రకటించిన 2025 ఆస్కార్ షార్ట్‌లిస్ట్‌లో ఈ సినిమాకు చోటు దక్కలేదు. దీంతో భారతీయ సినీ ప్రియులు నిరాశకు గురయ్యారు. అగ్ర నటుడు అమీర్‌ఖాన్ నిర్మించిన ఈ సినిమాకు ఆయన మాజీ సతీమణి కిరణ్ రావు దర్శకురాలు. స్పర్శ్ శ్రీవాత్సవ, నితాన్షి గోయెల్, ప్రతిభ ప్రధాన పాత్రల్లో నటించారు. బాక్సాఫీస్ పరంగా సాధారణ విజయాన్ని అందుకున్న ఈ సినిమాకు ఓటీటీలో మాత్రం విశేషమైన ఆదరణ దక్కింది. 2001లో జరిగే ఈ కథలో భారతీయ సమాజంలో కట్టుబాట్ల పేరుతో మహిళల స్వేచ్ఛను హరిస్తున్న తీరుని, వారిపై పురుషాధిక్యాన్ని సందేశాత్మకంగా ఆవిష్కరించారు. మహిళా సాధికారత అవశ్యకతను తెలియజేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దురాచారాలను రూపుమాపాలనే అంశాలను చర్చిస్తూ కిరణ్ రావు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఓవైపు వినోదాన్ని పంచుతూనే అంతర్లీనంగా చక్కటి సందేశంతో ఈ సినిమా మెప్పించింది. పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో అవార్డులను సొంతం చేసుకున్న ఈ సినిమా ఆస్కార్ బరి నుంచి నిష్క్రమించడంతో చిత్ర యూనిట్ నిరాశలో మునిగిపోయింది.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.